


## శ్రీ పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకు కృషిచేద్దాం

**నెల్లూరు కార్పొరేషన్,డిసెంబర్15,ప్రభాతవార్త** ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు కోసం అమరణ దీక్ష చేసి అమరజీవిగా నిలిచిన శ్రీ పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నెల్లూరునగరపాలక సంస్థ మేయర్ స్రవంతి తెలిపారు.శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని నగరపాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలో శ్రద్ధాంజలి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం నగరపాలక సంస్థ వివిధ విభాగాల ఉన్నతాధికారులు,సిబ్బంది శ్రద్ధాంజలి ఘటించి మాట్లాడుతూ అంటరానితన నిర్మూలన,సమసమాజ స్థాపన,దళితుల దేవాలయాల ప్రవేశానికై జీవిత చరామాంకం వరకు పోరాడిన అభ్యుదయవాధి శ్రీ పొట్టి శ్రీరాములును అందరూ కొనియాడారు.స్వతంత్ర భారతదేశ సాధనకై గాంధీ మహాత్ముడు చూపిన అహింసా మార్గంలో పయనించిన మహనీయులు పొట్టి శ్రీరాములని,వారి వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించుకోవడం మన అదృష్టంగా భావించుకోవాలని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అదనపు కమిషర్ శర్మద,డిప్యూటీ కమిషనర్ చెన్నుడు,సిటీ ప్లానర్ దేవికుమారీ,అన్ని విభాగాల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబుతో అబ్దుల్అజీజ్ భేటీ

**నెల్లూరు డిసెంబర్ 15, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో విజయవాడ ఉండవల్లిలో ఉన్న చంద్రబాబు నివాసంలో, ఆయనతో టీడీపీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్అజీజ్ శనివారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు ఇరువురు సుమారు అర్ధగంటసేపు జిల్లా రాజకీయాలపై చర్చించుకురని, పార్టీ అధికారంలోకి వస్తానే ఉన్నతమైన పదవి ఇచ్చి, ఎవరూ ఊహించని విధంగా పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానని చంద్రబాబునాయుడు అబ్దుల్అజీజ్కి మాట ఇచ్చినట్టు విశ్వసనీయ సమాచారం.

## ఆంధ్రరాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి



**నెల్లూరు టౌన్, డిసెంబర్ 15, ప్రభాతవార్త** ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలు అర్పించిన మహనీయులు శ్రీ పొట్టి శ్రీరాములు అని ఐసీడీఎస్ జిల్లా ప్రాజెక్టు డైరక్టర్ కే.హేన సుజన్ పేర్కొన్నారు. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురష్కరించుకుని జిల్లా కేంద్రమైన నెల్లూరులోని ఐసీడీఎస్ ప్రైవేటు డైరక్టర్ కార్యాలయంలో శుక్రవారం అమరజీవి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంధ్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్రం కోసంచేసిన త్యాగాన్ని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మాగాంధీజీ అడుగు జాడల్లో నడిచి ఏ విధంగానైతే అహింస, సత్యాగ్రహం అనే రెండు ఆయుధాలతో గాంధీజీ దేశ స్వాతంత్ర్యాన్ని సాధించారో అదే స్ఫూర్తితో శ్రీ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించి ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు కారకులైనారని అన్నారు. అలాంటి మహనీయులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఆయన పట్టుదల, త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని విధి నిర్వహణలో సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఆయన ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం చేసిన త్యాగాలకు ప్రతీకగా జిల్లాకు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా నామకరణ చేయడం ఎంతో సంతోషదాయకమన్నారు. రాష్ట్రం కోసం దేశం కోసం ఎంతో నిస్వార్ధంతో సేవ చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములును ఆదర్శంగా తీసుకొని నిస్వార్ధంతో సేవ చేసిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములును ఆదర్శంగా తీసుకొని నిస్వార్ధంతో ప్రతి ఒక్కరూ కూడా ప్రజాసేవ చేసి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఘనంగా వర్ధంతి జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో పీడీ కార్యాలయం సీడీపీఓ అనురాధ, ఐసీపీఎస్ సిబ్బంది సమత, సుమలత, సుజాత, శివ జ్యోతి, అఖిల, శైలజ, లక్ష్మి, రత్నం తదితరులు పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి



**నెల్లూరు అర్బన్,డిసెంబర్15,ప్రభాతవార్త** విభిన్న ప్రతిభావంతులు ఆత్మస్థైర్యంతో అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ పిలుపునిచ్చారు.శుక్రవారం ఉదయం జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా విభిన్న ప్రతిభావంతులను గురించి ఆమె మాట్లాడుతూ రెండవ ప్రపంచ యుద్ధంలో పోరాడి వారి అవయవాలు కోల్పోయిన సైనికుల పట్ల సంఘీభావం తెలిపేందుకు,ప్రతి సంవత్సరం డిసెంబర్3వ తేదీన ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం ఆనవాయితీగా జరుపుకుంటున్నట్లు చెప్పారు.విభిన్న ప్రతిభావంతుల్లో ధైర్యం,స్ఫూర్తిభావం నెలకొల్పడమే ఈ దినోత్సవ ఉద్దేశమన్నారు.జిల్లాలో సుమారు 64,342మంది విభిన్న ప్రతిభావంతులు ఉన్నారని,వీరంతా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అర్హత కలిగిన ప్రతి విభిన్న ప్రతిభావంతులకు రూ.3000/- ఫించనుగా అందిస్తున్నట్లు చెప్పారు.శారీరక అంగవైకల్యం ఉన్న వారికి మూడు చక్రాల సైకిళ్లు,వీల్‌చైర్లు,చంక కర్రలు,బ్యాటరీతో నడిచే మూడుచక్రాల సైకిళ్ళు,కృత్రిమ అవయవాలు,అంధులకు బ్లయిండ్‌వ్కింగ్ స్టిక్స్,బధిరులకు టచ్‌ఫోన్లు,వినికిడి యంత్రాలు,ఉన్నత విద్య చదువుతున్న దివ్యాంగ విద్యార్ధులకు లాప్‌ట్యాప్‌లు ఉచితంగా అందజేస్తున్నట్లు చెప్పారు.14సంవత్సరాలలోపు విభిన్న ప్రతిభావంతులకు సమగ్ర శిక్షణ,కృత్రిమ అవయవాలు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజాపరిషత్ సీఈవో చిరంజీవి,వికలాంగుల సంక్షేమశాఖ ఏడి అక్బర్‌అలీ,సిఆర్‌సి డైరెక్టర్ మనోజ్,విభిన్న ప్రతిభావంతుల సంఘాల నాయకులు కోటేశ్వరరావు,శివప్రసాద్,అంకబాబు,విభిన్న ప్రతిభావంతులు, వృద్ధులు, విద్యార్ధులు,సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలో చేరిన ఉయదగిరి ఎమ్మెల్యే మేకపాటి



**ఉదయగిరి,డిసెంబర్15,ప్రభాతవార్త** ఉదయగిరి శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి మంగళగిరి టిడిపి కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఉదయగిరి నియోజకవర్గంలో మేకపాటి కుటుంబ వైయస్సార్ పార్టీకి వీరాభిమానులని వైసీపీ పార్టీకోసం పదవులను సైతం లెక్కచేయని వైనం నుండి పార్టీని ధిక్కరించి తెలుగుదేశంపార్టీలోకి వెళ్లడాన్ని ఉదయగిరి నియోజకవర్గ ప్రజలు ఒకింత ఆశ్చర్యానికి లోనైయ్యారు.మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయాం నుండి వైయస్సార్ కుటుంబానికి విధేయులుగా ఉంటూ మేకపాటి కుటుంబం వీర విధేయులనే మాట నిలబెట్టుకున్న సందర్భాలు ఎన్నో.కానీ నేడు ఉదయగిరి నుండి భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ అభిమానుల మధ్య చంద్రబాబునాయుడు ఆహ్వానం మేరకు తెలుగుదేశం పార్టీలో చేరానని తెలిపారు. మాజీశాసనసభ్యులు బొల్లినేనిరామారావు,చెంచల్‌బాబుయాదవ్,ఉదయగిరి మండల కన్వీనర్ బయన్న,వరికుంటపాటు మండల కన్వీనర్ మధేసూధర్,లక్ష్మీనారాయణ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి



**నెల్లూరు, డిసెంబరు15 ప్రబాతవార్త-విద్య** రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలై సహాయం కోసం ఎదురుచూస్తున్న వైధ్యుల బృందాన్ని ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి ఆదుకుని ఆసుపత్రికి తలరించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సంఘటన శుక్రవారం నెల్లూరు చెన్నై జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే..ఓ ప్రయివేట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు నెల్లూరు నుండి గూడూరు కు వెళ్లుతున్న ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డికి అక్షర విద్యాలయ వద్ద గూడూరునుండ నెల్లూరు వెళ్లుతున్న డాక్టర్ల బృందం కారు వేగంగా వచ్చి లారీని ఢీకోన సంఘటన కనిపించింది. మానవత్వంతో ఆయన ఆ ప్రాంతాన్ని పరిశీలించగా సంఘటన అప్పుడే జరిగి ఉంటడం కారులోనే బాధిత డాకర్స్ ఉండటంతో ఆయన, ఆయన వ్యక్తిగత సిబ్బంది కలిసి ప్రమాదానికి గురైన కారులోనుండి బాధితులను బయటకు తీసుకు వచ్చి చికిత్స నిమిత్తం వైద్యశాలకు పంపించారు. అనంతరం 108కు సమాచారం అందించారు. దీంతో స్థానికులు ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డిని అభినందించారు.

**ఎమ్మెల్సీ షేక్.సబ్‌జీ మృతికి తీవ్ర సంతాపం:**

తన తోటి సహచర తూర్పు,పశ్చిమ, గోధావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్.సాబ్‌జీ రోడ్డు ప్రమాదంలో మరణించటం తనను ఎంతగానే ఆవేదనకు గురిచేసింది తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. సాబ్‌జీ లేని లోటు తీరనిదన్నారు. అనంతరం వారి కుటుంబానికి తన ప్రగాడ సానుభూతిని వ్యక్తపరిచారు.

## ఓట్ల తొలగింపు దరఖాస్తులపై ఆర్‌డిఒ విచారణ

**చేజర్ల డిసెంబర్ 15 ప్రభాతవార్త** చేజర్ల మండలంలోని ఉలవపల్లి గ్రామంలో ఫాం7 ధరఖాస్తులు 74 ఓట్లు తొలగించాలని ఒకే వ్యక్తి నుండి రావడంతో ఆత్మకూరు ఆర్‌డిఒ మదులత శుక్రవారం విచారణ చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్ళి గ్రామంలో ఉన్నారా లేరా అని వివరాలు అడిగి ఆమె తెలుసుకున్నారు. ఆమె వెంట తహసిల్దారు పి.కృష్ణా ,డిప్యూటి తహసిల్దారు విజయ్‌కూడా ఉన్నారు. ఓట్ల తొలగింపు ధరఖాస్తు విచారణలో తప్పు ఉందని తెలిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.అలాగే ఆ ఓట్లకు సంబందించి గ్రామంలో ఉన్నారా లేరా పూర్తి స్దాయిలో విచారించాలని తహసిల్దారు కు సూచించారు. ఈనివేదికను జిల్లా అధికారులకు పంపుతామని ఆమె తెలిపారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి



**నెల్లూరు అర్బన్,డిసెంబర్15,ప్రభాతవార్త** ఆంధ్ర రాష్ట్ర సాధనకొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన మహనీయుడు శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగాన్ని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఆర్.కూర్మనాథ్ అన్నారు.అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఉదయం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆర్.కూర్మనాధ్,జిల్లా రెవెన్యూ అధికారి లవన్న,జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి వెంకటయ్యలతో కలసి శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ కూర్మనాథ్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధనకు అమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన మహనీయులు పొట్టి శ్రీరాములు అని వారి వర్ధంతి సందర్భంగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులు అర్పించడం జరుగుతుందన్నారు. దేశస్వాతంత్ర ఉధ్యమంలో మహాత్మాగాంధీ అడుగుజాడల్లో నడిచి,ఏ విధంగా నైతే అహింసా,సత్యాగ్రహం అనే రెండు ఆయుధాలతో గాంధీజీ దేశస్వాతంత్రాన్ని సాధించారో, అదే స్ఫూర్తితో పొట్టి శ్రీరాములు ఆంధ్రరాష్ట్ర సాధనకు ఆమరణనిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించి, ఆంధ్రరాష్ట్ర ఏర్పాటుకు కారకులైయ్యారు. అలాంటి మహనీయులను మనం స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఇంచార్జి కలెక్టర్ అన్నారు. దేశంకోసం ఎంతో నిస్వార్ధంగా సేవచేసిన అమరజీవిని ఆదర్శంగా తీసుకని నిస్వార్ధంతో ప్రతి ఒక్కరూ ప్రజాసేవ చేసి జిల్లాకు మంచిపేరు తీసుకుని రవాలని జిల్లా రెవెన్యూ అధికారి లవన్న అన్నారు. కలెక్టరేట్ పరిపాలనాధికారి షఫీ మాలిక్,కలెక్టరేట్ సిబ్బంది, బిసిసంక్షేమశాఖ సిబ్బంది,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్ధులకు అస్వస్థత



**వింజమూరు ,డిసెంబర్15,ప్రభాతవార్త :**వింజమూరులోని శ్రీనేతాజీవికాస్ విద్యాసంస్థలోని విద్యార్థులకు ఫుడ్‌పాయిజన్ కావడంతో రెండురోజులుగా 30మంది విద్యార్థులు అస్వస్థతకు గురై సామాజిక ఆరోగ్యకేంద్రంలో చికిత్స పొందుతున్నారు. డిడిఒ శ్వేతాబిల్లా , వైద్యాధికారి మధులు విద్యార్థులకు అవసరమైన ఫ్లూయిడ్‌ను అందజేశారు. ఈసందర్భంగా డిడిఒ మాట్లాడుతూ నేతాజీ విద్యార్థులు రెండురోజులుగా కడుపునొప్పి , విరేచనాలు, వాంతులతో వైద్యశాలకు వచ్చారని హాస్టల్లో ఆహారం కానీ, కలుషితమైన నీటిని తాగడం వలన ఇలా జరిగి ఉంటుందన్నారు. ప్రస్తుతం వాతావరణాన్ని అనుసరించి కాచి చల్లార్చిన నీటిని,వేడివేడిగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం మంచిదన్నారు.

## పొట్టి శ్రీరాములు చిరస్మరణీయుడు

**నెల్లూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త-వైద్యం** ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం తన ప్రాణాలను సైతం అర్పించిన మహనీయుడు చిరస్మరణీయుడని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ కొనియాడారు. శుక్రవారం నగరంలోని ఆత్మకూరు బస్టాండ్ కూడలిలో ఉన్న పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి అబ్దుల్ అజీజ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అజీజ్ మాట్లాడుతూ శ్రీ పొట్టి శ్రీరాములు భాషా ప్రాతిపదికన ఆంధ్ర రాష్ట్రం కోసం ఆనాడు మద్రాసు రాష్ట్రం నుంచి సెపరేట్‌గా ఏర్పాటు చేసి ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు చేశారని అన్నారు. హరిజనులు, గిరిజనులు అభివృద్ధి కోసం దళితులను ఆలయాల ప్రవేశం కోసం ఎన్నో పోరాటాలు చేశారని తెలిపారు. అందులో భాగంగానే నెల్లూరులోని వేణుగోపాల్ స్వామి ఆలయంలోకి దళితులు ప్రవేశం కోసం పోరాటం చేసి విజయం సాధించిన మహోన్నత వ్యక్తి శ్రీరాములు అన్నారు. చిన్న వయసులోనే తన భార్య, బిడ్డని కోల్పోయాడన్నారు. జీవితం మీద విరక్తితో ఉన్న పొట్టి శ్రీరాములుకి, మహాత్మాగాంధీ స్వాతంత్ర్య ఉద్యమాలు పోరాట స్ఫూర్తిని ఇచ్చాయని అబ్దుల్ వివరించారు. అప్పటి నుండి గాంధీతో అనేక స్వాతంత్ర్య ఉద్యమాలలో పాల్గొన్నారని అజీజ్ తెలిపారు. అనేక సార్లు జైలుకు కూడా వెళ్లడం జరిగిందన్నారు. క్విట్ ఇండియా ఉద్యమంలో కూడా పాల్గొన్నారన్నారు. భాషా ప్రాతిపదికన ప్రాంత ప్రాతిపదికన మద్రాస్ రాష్ట్రం నుంచి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ఎన్నో ఉద్యమాలు చేశారు. 56 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి శ్రీ పొట్టి శ్రీరాములు 1953 డిసెంబర్ 15న మరణించారు. ఆయన మరణానంతరం ఎన్నో ఉద్యమాలు జరిగాయి. ఆనాటి ప్రధానమంత్రి శ్రీ జవహర్ లాల్ నెహ్రూ ఆయన కృషికి గుర్తింపుగా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేశారు. ఇలా సమాజం అభివృద్ధి కోసం శ్రీ పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాలను కృషిని నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్ళాలని చైర్మన్ పొట్టిశ్రీరాములు గొప్పతనాన్ని మిక్కిలి కొనియాడారు.

# స్నేహపూరిత వాతావరణంలో పోటీలు సాగాలి

**కోవూరు, డిసెంబరు 15ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు స్నేహపూరిత వాతావరణంలో సాగాలని డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ సాంబశివారెడ్డి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం మండలంలోని పంచాయతీ కార్యదర్శులు , వివిధ శాఖల అధికారులు ఫిజికల్ డైరెక్టర్లుతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 26వ తేది నుంచి ఈ పోటీలు ప్రారంభం కానున్న నేపథ్యంలో శనివారం సాయంత్రం లోగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తికావాలన్నారు. ప్రధానంగా క్రీడామైదానం ఇన్‌చార్జులు ప్రధాన పాత్ర తీసుకుని సమిష్టి కృషితో ఈ పోటీలు విజయవంతం చేసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ప్రతి సచివాలయం నుంచి ఒక్కొక్క క్రీడకు సంబంధించి రెండు జట్లు తప్పనిసరిగా ఉండేలా సంబంధిత సచివాలయ కార్యదర్శులు తగు చొరవ తీసుకోవాలన్నారు. ఒక పండుగ వాతావరణంలా ఈ పోటీలు సాగాలని, ప్రారంభం రోజున స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించి ఈ పోటీలు ప్రారంభించేలా దృష్టి పెట్టాలన్నారు. వచ్చిన క్రీడాకారుల లిస్ట్‌లను టీమ్‌లుగా ఏర్పాటు చేసే ప్రక్రియను యుద్ధనపాతిపదికన పూర్తిచేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు మండలం స్పెషల్ ఆఫీసర్ , పరిశ్రమల శాఖ జీఎం సుధాకర్, ఎంపీడీవో శ్రీహరిలు పలు సూచనలు చేశారు.




# అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



**నెల్లూరు టౌన్, డిసెంబర్ 15, ప్రభాతవార్త** అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయు నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర పిలుపు మేరకు వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్‌వాడీలు జిల్లా కేంద్రమైన నెల్లూరులోని ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరక్టర్ కార్యాలయ ప్రాంగణంలో తలపెట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి నాల్గో రోజుకు చేరుకుంది. శుక్రవారం ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమై వర్షపు చినుకులు పడుతున్న గొడుగులు, ప్లకార్డులు ధరించి అంగన్‌వాడీలు తమ సమ్మెను యధా విధంగా కొనసాగించారు. నెల్లూరు అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీలు మూకుమ్మడిగా ఈ సమ్మెలో పాల్గొంటున్నారు.ఈ సమ్మెకు సీఐటీయు పూర్తి స్థాయిలో మద్దతు ప్రకటించింది. సీఐటీయు నగర కార్యదర్శి నాగేశ్వరరావు, రూరల్ కార్యదర్శి కుమార్, రూరల్ అధ్యక్షులు ప్రసాద్, శ్రామిక మహిళ రూరల్ నాయకులు షేక్ షాహినాబేగం తదితరులు శుక్రవారం నాటి సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీలు అందరూ సమ్మెలో పాల్గొనడంతో కేంద్రాలు మూతపడ్డాయని అయితే అధికారులు తాళాలు పగలగొట్టి వాలంటీర్ల ద్వారా కేంద్రాలు పని చేసేందుకు పూనుకోవడం హేయమైన చర్యగా పేర్కొన్నారు.

ప్రభుత్వ ఆస్తులను ప్రభుత్వ అధికారులే ధ్వంసం చేసుకోవడం ఎంత వరకు సమంజసమని వారు ప్రశ్నించారు. కేవలం ఒకరిద్దరూ పిల్లలను కేంద్రాల్లో కూర్చోబెట్టుకుని వాలంటీర్ల ద్వారా కేంద్రాలు పని చేస్తున్నట్లు ప్రకటించుకునేందుకు అధికారులు నానా హైరానా పడుతున్నారని వారు ఆరోపించారు. ఇచ్చిన హామీలనె నెరవేరే వరకు ఈ సమ్మె యధాతదంగా కొనసాగుతుందని వారు హెచ్చరించారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, తెలంగాణ రాష్ట్రం కంటే అదనంగా వేతనాలు పెంచాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటీని అమలు చేయాలని, అంగన్‌వాడీ కేంద్రాలను ప్రధాన కేంద్రాలుగా మార్చాలని, మినీ అంగన్‌వాడీ కేంద్రాల వర్కర్లకు ప్రమోషన్లు కల్పించాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్‌ను ఐదు లక్షల రూపాయలకు పెంచాలని వారు డిమాండ్ చేశారు. అలాగే సహాయకుల ప్రమోషన్లలో నిబందనలు రూపొందించాలని, ప్రమోషన్ వయసు 50 ఏళ్లకు పెంచాలని, సర్వీసులో ఉండి చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, భీమా సౌకర్యం కల్పించాలని, వైఎస్సార్ సంపూర్ణ పోషణ మెనూ ఛార్జీలు పెంచాలని, వంట గ్యాస్ ను ప్రభుత్వమే సరఫరా చేయాలని వారు పేర్కొన్నారు. అలాగే 2017 నుండి రావాల్సిన టీఏ బకాయిలు చెల్లించాలని, అంగన్‌వాడీలకు నిర్వహించే సమావేశాలకు ప్రయాణ ఖర్చులు ఇవ్వాలని, లబ్దిదారులకు నాణ్యమైన సరుకులు అందజేయాలని, ఎఫ్‌ఆర్‌ఎస్‌ను రద్దు చేయాలని ఐసీడీఎస్ బడ్జెట్ పెంచాలని, ఫ్రీ స్కూల్‌ను బలోపేతం చేయాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలని, నిలిచిపోయిన సూపర్‌వైజర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. వర్షం కురవడంతో సమ్మెలో పాల్గొన్న అంగన్‌వాడీలు ఎదురుగా ఉన్న అపార్టుమెంట్ పార్కింగ్ ప్లేస్‌లో కాసేపు ఆశ్రయించారు.

# ఓటరు జాబితాలో సవరణలు పారదర్శకంగా నిర్వహించాలి



**నెల్లూరు కార్పొరేషన్,డిసెంబర్15,ప్రభాతవార్త** రాష్ట్ర ఎన్నికల సంఘం వారి ఆదేశాల మేరకు ఈ నెల 9వ తేదీ వరకు 6,7,8 ఫామ్స్‌ను వెంటనే పూర్తిస్థాయిలో ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి తుది ఓటర్ జాబితాను పారదర్శకంగా పూర్తి చేయాలని ఎన్నికల విభాగం అధికారులు,సిబ్బందిని కమిషనర్ వికాస్‌మర్మత్ ఆదేశించారు.

ఎన్నికల విభాగం సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని కార్యాలయంలో డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అందరూ సూపర్వైజర్లు యాక్షన్ ప్లాన్లు తయారు చేసుకోవాలని తెలిపారు.జాబితా రూపకల్పన ప్రక్రియను అసిస్టెంట్ ఎలక్టోరల్ అధజకారులు పూర్తి స్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు.ప్రక్రియలో ఏవైనా టెక్నికల్ సమస్యలు ఉత్పన్నమయితే వెంటనే ఎలక్షన్ డి.టి. వారిని సందర్శించాలని కమిషనర్ తెలియజేశారు.ఈ సమావేశంలో ఏ.ఈ.ఆర్.ఓ.లు దేవికుమారీ, ధనుంజయ రెడ్డి,శ్రీనివాసులు, దశయ్య,నిర్మలానందబాబా,బూత్‌లెవల్ అధికారులు,ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## వసతిగృహ విద్యార్థులకు వైద్య పరిక్షలు



**వింజమూరు, డిసెంబర్15, ప్రభాతవార్త :** వింజమూరులోని శ్రీనేతాజీ వికాస్ వసతిగృహ విద్యార్థులకు శుక్రవారం సాయంత్రం చాకలికొండ వైద్యాధికారి మురళీధర్ వైద్యపరిక్షలు నిర్వహించారు. వసతిగృహ విద్యార్థులు గురువారం కొంతమంది అస్వస్థతకు గురికావడం వివిధ సామాజిక మాధ్యమాల్లో ప్రచురితం కావడంతో శుక్రవారం కూడా విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని తెలుసుకున్న వైద్యాధికారి విద్యార్థులను పరిక్షించి అవసరమైన మందులను అందజేశారు. వసతిగృహంలో ని వంటపాత్రలను , మంచినీటిని పరిశీలించి యాజమాన్యానికి సూచనలు , సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులు



**కోవూరు, డిసెంబరు 15ప్రభాతవార్త :** రాష్ట్రం కోసం తన ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయుడని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ లీలాప్రకాష్ తెలిపారు. కోవూరులోని సబ్ డివిజన్ కార్యాలయంలో శుక్రవారం ఆ మహనీయుని వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. భాషాప్రయుక్త రాష్ట్రం కోసం ఆ మహనీయుడు తన ప్రాణాలను త్యాగం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ పరిధిలోని అసిస్టెంట్ ఇంజనీర్లు జగదీష్, హరికృష్ణ, రమేష్, తదితరులు ఉన్నారు.

## కొనసాగుతున్న అంగన్‌వాడీల దీక్ష



**కోవూరు, డిసెంబరు 15ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేవరకు తమ పోరాటం కొనసాగుతుందని జిల్లా అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు వై. సుజాతమ్మ తెలిపారు. కోవూరులోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ముందు అంగన్‌వాడీల ధర్నా శుక్రవారం మూడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాదయాత్రలో జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు అయినా ఆ హామీలు మాత్రం నెరవేర్చలేదన్నారు. తమ న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం పరిష్కరించాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు పరిధిలోని కోవూరు, కొడవలూరు, విడవలూరు, బుచ్చి మండలాలకు సంబంధించిన అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, నేతలు విజయమ్మ, సుభాషిణి, శేషమ్మ, కవిత, అనితలు ఉన్నారు.

## అమరజీవికి ఘన నివాళులు




**కోవూరు, డిసెంబరు 15ప్రభాతవార్త :** ఆంధ్రరాష్ట్ర ఏర్పాటు కోసం ఆమరణ దీక్ష చేసి అమరజీవిగా నిలిచిన పొట్టి శ్రీరాములును నేటి యువత ఆద ర్శంగా తీసుకోవాలని డీఆర్‌డీఏ ప్రాజె క్టు డైరెక్టర్ సాంబశివారెడ్డి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమా వేశ మందిరంలో శుక్రవారం ఆ మ హనీయుని 71వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశ సాధనకై మహాత్ముడు చూపిన అహింసా మార్గంలో పయనించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జీఎం సుధాకర్, ఎంపీడీవో శ్రీహరి, ఎంఈవోలు రహీమ్, చెంచులక్ష్మమ్మ, ఏపీఎం వెంకటస్వామి, తదితరులు ఉన్నారు.

## కొనసాగుతున్న అయ్యప్పల అన్నదానం

**కోవూరు, డిసెంబరు 15ప్రభాతవార్త :** కోవూరులోని గ్రామ దేవత నాగవరపమ్మ దేవస్థానంలో అయ్యప్పల కొరకు హరిహరపుత్ర సమాజం చేపడుతున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిరాటంకంగా కొనసా గుతుంది. శుక్రవారం ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా గాదిరాజు బాస్కర్ వారి కుటుంబ సభ్యులు వ్య వహ రించారు. అంతకుముందు ఆలయంలో అర్చకులు శేఖర్ స్వామి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో అయ్యప్పలు పాల్గొన్నారు.



## రెండవరోజుకు చేరిస తపాలశాఖ సిబ్బంది నిరవధిక సమ్మె




**ఉదయగిరి, డిసెంబర్15, ప్రభా తవార్త** ఉదయగిరి మండలంలోని త పాలశాఖ సిబ్బంది చేపడుతున్న దేశ వ్యాప్త నిరవధిక సమ్మె శుక్రవారంతో రెండవరోజుకు చేరింది. ఈ కార్యక్రమానికి కావలి బ్రాంచ్ కార్య దర్శి రామకృష్ణారెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఉదయ గిరి సిబ్బందితో కలిసి ధర్నాలో పాల్గొన్న ఆయన తపాలశాఖ సిబ్బందికి అధనపు సర్వీసు ఇంక్రిమెంట్లు వెంటనే ఇవ్వాలంటూ డిమాండ్ చేశారు. కొత్తగా చేరిన వారందరికీ జీడిఎస్ రెండవ పే స్కేల్ ఇవ్వాలని కోరారు. ఆర్‌ఐపిటి మిషన్లకు బదులుగా ల్యాప్‌ట్యాప్‌లు లేదా ప్రింటర్లు ఇవ్వాలని టెక్నికల్‌గా వచ్చే సమస్యలను ప్రభుత్వమే పరిష్కరించాలని కోరారు. జీతాలను సకాలంలో చెల్లించాలని, ఈ మా డిమాండ్లను పరిష్కరించకుంటే నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిపిఎమ్‌లు, ఏ బిపిఎమ్‌లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఆర్ ట్రస్టు ద్వారా రూ.50 వేలు అందజేత



**కోవూరు, డిసెంబరు 15ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ పరిధిలోని విడవలూరు పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కె. శ్రీనివాసులు అనే కానిస్టేబుల్‌పై ఒక దొంగ విచక్షణారహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. ఈ మేరకు అపోలో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న శ్రీనివాస్ కుటుంబ సభ్యులను కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి పరామర్శించి తన తండ్రి నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా వారి కుటుంబానికి రూ.50 వేలను ఆర్థిక సహాయం అందజేశారు, ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, కోవూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డి. వెంకటేశ్వరరావు, విడవలూరు ఎస్సై ఆంజనేయులు ఉన్నారు.

## డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా ఈ నెల 19న



**కోవూరు, డిసెంబరు 15ప్రభాతవార్త :** కోవూరు మండలం నేతాజీ నగర్‌లోని వైకేఆర్అండ్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సహకారంతో ఈ నెల 19న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీప్రసూన తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం కళాశాలలో ఆమె మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో పెద్ద పెద్ద కంపెనీలు పాల్గొంటూ న్నయని, ఉదయం 9 గంటల నుంచి 4 వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ జాబ్ మేళాలో పాల్గొనే అవకాశాన్ని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాల న్నారు. ఇతర వివరాల కొరకు ఫోన్‌నెంబర్ 6301529271 , 83 28101268 లను సంప్రదించాలన్నారు. జాబ్‌మేళాకు హాజరయ్యే యువత బయోడేటా, ఆధార్ కార్డు జెరాక్స్ , రెస్యూమ్ తీసుకోని రావాలన్నారు.

## ముత్తుకూరులో ప్రీ క్రిస్మస్ వేడుకలు



**ముత్తుకూరు, డిసెంబర్15, ప్రభాతవార్త** మండలకేంద్రంలోని షాదీ మంజిల్‌లో శుక్రవారం ఘనంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గౌరవ అధ్యక్షులు బి.అబ్రహం, కమిటీ ప్రెసిడెంట్ జాకబ్, కార్యదర్శి దానియల్, వి.యేసేపు, వై. దేవకుమార్ , కె.సోలో మోహన్‌బాబు పాస్టర్లు హాజరైయ్యారు. సంఘం వారు క్రీస్తు పుట్టుక గురించి వివరించారు. పాస్టర్లు జాకబారు వస్త్రాలు అందజేకి కేక్ కట్ చేసి పంచిపెట్టారు.

## అభాగ్యులకు ప్రవాస భారతీయుడి సాయం



**మర్రిపాడు ,డిసెంబర్15, ప్రభాతవార్త :** మండలంలోని కదిరినాయుడుపల్లి కి చెందిన ప్రవాసభారతీయుడు రామిరెడ్డి శ్రీనివాసులురెడ్డి పడమటి నాయుడుపల్లికి చెందిన పెరాల సిస్‌తో బాధపడుతున్న హుసేన్ బాషాకు 35వేల రూపాయలను, అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధ దంపతులు పోలం రెడ్డి చిన్నారెడ్డి, నారాయణమ్మ లకు 10వేల రూపాయలను అందజేశారు. పిఎన్‌పల్లికిచెందిన సహాయ ఫౌండేషన్ సభ్యులు కూడా చినా న్నరెడ్డి దంపతులకు 10వేల రూపాయలను అందజేశారు. ఈకార్యక్రమంలో బంకా శ్రీధర్‌రెడ్డి, బాలకొండారెడ్డి, ఇస్మాయిల్, విజయభాస్కర్‌రెడ్డి, రాజేంద్రకుమార్, మునాఫ్, విద్యాధర్, మహబూబ్‌బాషా , వెంకటేశ్వర్లు, ముజిమిల్ తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు నిబంధనలకు విరుద్ధంగా విగ్రహం ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలి



**పొదలకూరు డిసెంబర్ 15 ప్రభాతవార్త** కోర్టు నిబంధనలకు వ్యతిరేఖంగా అధికార పార్టీనాయకులు స్దానిక సంఘం రోడ్డు కోడలిలో కాకాణి రమణారెడ్డి విగ్రహాన్ని పెట్టేందుకు హడావుడిగా ఏర్పాటు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని టిడిపి మండల అధ్యక్షులు తలచిరు మస్తాన్‌బాబు ,పట్టణ అధ్యక్షులు బొద్దులూరు మల్లికార్జునాయుడు నాయకులు కోడూరు పెంచల బాస్కర్‌రెడ్డి, అక్కిం సుధాకర్‌రెడ్డి స్దానిక తహసిల్దారుకు ఎంపిడిఒకి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు 2012 సంవత్సరంలో టిడిపి సీనియర్‌నాయకులు మాజీ సర్పంచ్ గోసు రాఘవరెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు కు ఆస్దలాన్ని రిజర్వు చేసి ఉందని అన్నారు. దీనిపై అప్పట్లో స్దానిక వాకాటి శ్రీనివాసులురెడ్డి కోర్టుకు ఆశ్రయించడంతో పబ్లిక్ స్దలాలలో ఎటువంటి విగ్రహాలు పెట్టరాదని కోర్డు ఆర్డర్ వచ్చిందన్నారు. కాని 2021 అప్పటి ఎమ్మెల్యే కాకాణి గోవర్దన్‌రెడ్డి తన తండ్రి మాజీ సమితి అధ్యక్షుడైనా కాకాణి రమణారెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రయత్నాలు చేశాడు. దీనిపై మాజీ సర్పంచ్ గోసు శ్యామలమ్మ కోర్టుని ఆశ్రయించడంతో కోర్టులో విచారణ జరుగుతుందని అన్నారు. హైకోర్టులో గత నెల 29 న కేసును డిస్‌పోస్ చేస్తు జిల్లా కలెక్టర్‌ను డైరక్ట్ చేస్తు కోర్టు విచారణ చేసి తుది నిర్ణయాన్ని 3 నెలల లోపు కోర్టుకి వెల్లడించాలని సూచించింది. ఇంకా గడవు వుండగానే ఈలోపలే అధికారపార్టీకి చెందిన వైసిపి నేతలు హడావుడిగా రాత్రికి రాత్రి విగ్రహాన్ని పెట్టేందుకు శుక్రవారం ఏర్పాట్లు చేస్తున్నారని వారు చెప్పారు. దీనిపై టిడిపి మండలనాయకులు, స్దానిక తహసిల్దారు వీర వసంతరావుకు ఎంపిడిఒ సూపరెండెంట్ ఎం.వి సుబ్రమణ్యంకు వినతి పత్రాలు అందించారు. నిబంధనలకు విరుద్దంగా విగ్రహం ఏర్పాటు చేస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు బక్కయ్యనాయుడు, బోగోలు బాస్కర్‌రెడ్డి, పల్లవరపు కృష్ణయ్య, పెంచలయ్య, అలుపూర్తి శ్రీనివాసులు, ఆదాల మురళీ తదితరులు పాల్గోన్నారు.

## ఈ నెల18న సర్వసభ్యసమావేశం

**వలేటివారిపాలెం డిశంబరు 15 ప్రభాతవార్త** ఈ నెల 18వతేదీన స్దానిక ఎంపీపీ పి.మౌనిక అధ్యక్షతన వలేటివారిపాలెం మండల పరిషత్ సర్వసభ్యసమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రఫీక్ అహ్మద్ తెలిపారు. సాయంకాలం 3గంటలకు జరిగే ఈ సమావేశానికి సంబందిత అధికారులు, పంచాయతీ కార్యదరు ్శలు పూర్తి సమాచారంతో హాజరుకావాలని ఆయన కోరారు. ఎంపీటీసీలు, కోఆప్టెడ్ సభ్యులు, సర్పంచ్‌లు ఈ సమావేశంలో పాల్గొని పలు సమస్యలపై చర్చించనున్నట్లు ఆయన వివరించారు.

## రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది



**అనంతసాగరం ,డిసెంబర్15, ప్ర భాత వార్త :** రైతు బాగుం టేనే రాష్ట్రం బాగు టుందని వ్యవసాయాధికారి కె.శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అనంతసాగరం మండలంలోని లింగంమగుంట రైతుభరో సాకేంద్రం పరిధిలోని బెడుసుపల్లి, లింగంగుంబట, ఇనగలూరు, వెంగంపల్లి గ్రామాల్లో ఇటీవల వచి చన తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న నారుమడులకు ప్రభుత్వం 80శాతం సబ్సిడీతో కెఎన్‌ఎం 1638 విత్తనాలను గ్రామ ఉపసర్పంచ్ మెట్టుకూరు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో రైతులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో రైతులు, నాయకులు పాల్గొన్నారు.

## ఉదయగిరి తహశీల్దార్ కార్యాలయంలో అమరజీవికి ఘన నివాళి



**ఉదయగిరి, డిసెంబర్15, ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఆయన ఫోటోకు పూలమాల వేసి తహశీల్దార్ సానా శ్రీనివాసులురెడ్డి సిబ్బందితో కలిసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు త్యాగం తెలుగు ప్రజలు ఎన్నటికి మరువలేనిదన్నా రు. ఆనాడుఆయన చేసిన ప్రాణత్యాగం వలనే నేడు మనకి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని తెలుగువారుగా గుర్తించబడటానికి తెలుగువారము అభివృద్ధి చెందుతున్నందుకు ఆయన ప్రాణత్యాగం జన్మజన్మలకి మరువలేనిదన్నారు. నేటి యువతకు ఆయన జీవితం ఆదర్శప్రా యమైనదని ప్రతి ఒక్కరూ ఆయన జీవిత త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకుని దేశభక్తి కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రజియా, సందానీ, విఆర్‌వో స్వప్న, నరసింహులు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## 3వ రోజుకు చేరిక అంగన్వాడీ కార్యకర్తల ఆందోళనలు



**ఉదయగిరి, డిసెంబర్15, ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ కార్యకర్తలు 3వ రోజు వినూత్నంగా మోకాళ్లపై నిలబడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు కాకు వెంకటయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర నిర్వహించే క్రమంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అంగన్వాడీ కార్యకర్తలకు అన్యాయం చేస్తున్నాడని అక్క, చెల్లమ్మలు కంటతడి పెడితే మంచిది కాదని, తాను అధికారంలోకి రాగానే అంగన్వాడీ కార్యకర్తలైన అక్క, చెల్లమ్మల కోరికలు ఖచ్చితంగా తీరుస్తానని మాట ఇవ్వడం జరిగిందన్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటమీద నమ్మకంతో గత 4సంవత్సరాలుగా అంగన్వాడీ కార్యకర్తలు ఎదురు చూస్తున్నారని కానీ వారికి నిరాశే మిగిలిందని ఇప్పటికైనా వారికి సీఎం జగన్మోహన్‌రెడ్డి వారి న్యాయమైన డిమాండ్లను ఖచ్చితంగా నెరవేర్చాలని కోరారు. సిఐటియు రాష్ట్ర యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ధర్నాలో అంగన్వాడీ కార్యకర్తలు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే అంగన్వాడీ కార్యకర్తలతో చర్చలు జరిపి వారి న్యాయబద్ధమైన డిమాండ్లను నెరవేర్చాలని లేకపోతే రాస్తారోకోలు, బహిరంగ ఆందోళనలు లాంటి కార్యక్రమాలతో రాష్ట్రమంతా ధర్నాలకు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ డిమాండ్లు సీఎం జగన్మోహన్‌రెడ్డి ఇచ్చినవేనని మేము కొత్తగా ఏమి చేర్చలేదని వారు ఈ సందర్భంగా తెలిపారు.

## అమరజీవి త్యాగం చిరస్మరణీయం



**సీతారామపురం డిసెంబర్ 15 ప్రభాతవార్త** ఆంధ్రరాష్ట్ర అవతరణకోసం అమరజీవి పొట్టిశ్రీరాములు త్యాగం చిరస్మరణీయమని సీతారామపురం మండల తహసిల్దారు ఎం.వికె సుధాకర్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా తహసిల్దారు కార్యలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ రంగసుబ్బరాయుడు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అమరజీవి పొట్టి శ్రీరాములు గొప్ప త్యాగ మూర్తి అని బాషా ప్రయుక్త రాష్ట్రాల ఆద్యుడని ఆయన సేవ గురించి కొనియాడారు. పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16 జన్మించి 1952 డిసెంబర్15 న అమరులైయ్యారని అన్నారు. ఆంధ్రరాష్ట్ర సాధనకొసం 58 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలు అర్పించి అమరజీవి అయిన మహపురుషుడని ,ఆయన త్యాగ ఫలితమే కర్నూలు రాజదానిగా ఆంధ్రరాష్ట్రం 1953 అక్టోబర్ 1న ఏర్పడిందని అన్నారు. అనంతరం తెలంగాణాప్రాంతంలో తెలుగు మాట్లాడే జిల్లాలను కలిపి 1956 నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. ఇటువంటి మహానాయులు జయంతి, వర్ధంతి, ఈ సందర్భంగా వారి జీవితం నుండి స్ఫూర్తి పొంది యువత సన్మార్గంలో దేశభక్తితో నడవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఇఒపిఆర్‌డి బార్గవి, ఆర్‌ఐ శ్రీనివాసులు, విఆర్‌ఒలు శ్యామ్యూల్, శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి



**కావలి రూరల్, డిసెంబరు 15 ప్రభాతవార్త** అంగన్‌వాడీ వర్కర్ల, హెల్పర్ల డిమాండ్లను వెంటనే పరిష్కరిం చాలని జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ డిమాండ్ చేశారు. కావలి ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మెకు శుక్రవారం ఆయన మద్దతు తెలిపారు. అనంతరం అళహరి మాట్లాడారు. ఈ రాష్ట్రంలో పసిపిల్లల దగ్గర నుండి పండు ముసలి వాళ్ళ వరకు అందరు జగనన్న బాధితులేనని ఎద్దేవ చేశారు. రానున్న జనసేన, టిడిపి ప్రభుత్వంలో మీ డిమాండ్లు అన్ని పరిష్కరించే విధంగా కృషి చేస్తామని వారికి ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయి, నాయకులు గాదంశెట్టి రవికుమార్, మన్నెపల్లి రిషికేష్, ఆలా శ్రీనాథ్, గుంటుపల్లి కృష్ణయ్య, తోట శరణ్, ఆగస్టీన్ ప్రభాకర్, మాలకొండయ్య, మల్లికార్జున, సందీప్, సుధీర్ పాల్గొన్నారు.

## నేడు జడ్‌పీ సర్వసభ్య సమావేశాలు

**నెల్లూరు అర్బన్, డిసెంబర్15, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశాలు నూతన జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో 16వ తేదీన ఉదయగం 10:30గంటలకు జరుగుతుందని జడ్పీ సీఈవో బి.చిరంజీవి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజాపరిషత్‌కు సభ్యులందరినీ, జిల్లాస్థాయి అధికారులు పాల్గొంటారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## ఘనంగా అమరజీవి 72 వవర్ధంతి



**చేజర్ల డిసెంబర్ 15 ప్రభాతవార్త** మండలకేంద్రమైన చేజర్లలలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆద్వర్యంలో బస్టాండ్‌సెంటర్‌లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఎఎస్‌ఐ నాగరాజు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతు అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆంధ్రరాష్ట్ర అవతరణకోసం 58 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి అసువులు బాసిన త్యాగధనుడు అని కొనియాడారు. హరిజనులు ఆలయ ప్రవేశం కోసం ఆయన చేసిన కృషి అభినందనీయమని అన్నారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం నాయకులు దేవతి సుబ్బారావు, పువ్వాడి శ్రీను, అమరా శ్రీరాములు, సురేష్, బానుతేజా, కూరపాటి కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సిటీలో పలు అభివృద్ది కార్యక్రమాలకు శంకుస్థాపన

**నెల్లూరు సిటీ, డిసెంబర్ 15, ప్రభాతవార్త** నెల్లూరు నగరంలోని 43వ డివిజన్ డైకస్‌రోడ్డు మటన్ మార్కెట్ నుంచి కోటమిట్ట షాదీమంజిల్ వరకు రూ.49.20 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డుకు నగర ఎమ్మెల్యే డాక్టర్ పి.అనిల్‌కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సంధ్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికే డివిజన్‌లో ప్రధాన రోడ్లన్నీ పూర్తి చేసుకున్నామని, జనవరి నెలలో స్థానికంగా వేస్తున్న రోడ్డు, మలుమూడి బస్టాండ్ వద్ద వేస్తున్న కనెక్టివిటి రోడ్డు పనులు అన్ని పూర్తి అవుతాయన్నారు. నగర నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లలో పెండింగ్‌లో ఉన్న పనులన్ని పూర్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఎండి ఖలీల్ అహ్మద్, కార్పొరేటర్ షేక్ కరిముల్లా, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కావలి కాలువ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ని సస్పెండ్ చేయాలి



**బిట్రగుంట, డిసెంబరు 15 ప్రభాతవార్త** సోమశిల ప్రాజెక్టు కావలి కాలువ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ని సస్పెండ్ చేయాలని మండల వైసిపి అధ్యక్షులు మద్దిబోయిన వీరరఘు యాదవ్ డిమాండ్ చేశారు. మండల వైసిపి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 14వ తేదిన కావలి కాలువని సందర్శించేందుకు విచ్చేసిన కార్యనిర్వాహక ఇంజనీర్ రైతులనుద్దేశించి కావలి కాలువ కింద ఏ ఒక్క రైతు కూడా వరి సాగు చేస్తే చుక్కనీరు ఇచ్చేది లేదని బెదిరింపు దోరణితో రైతుల్ని అవమానపరిచేలా మాట్లాడారన్నారు. ఐఎబి సమావేశం అనంతరం తుఫాన్, భారీ వర్షాల వల్ల కావలి కాలువ ఆయకట్టు కింద వుండే చెరువులకు వర్షపు నీరు మెండుగా వచ్చిందని దీంతో ఈ నెల 7వ తేదిన కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి జిల్లాకు చెందిన మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ హరినారాయణ్‌తో మాట్లాడి ప్రస్తుత సీజన్‌లో కావలి కాలువకు 3 టియంసిల సోమశిల జలాలు అందిస్తే చెరువుల్లో చేరిన వర్షపు నీటితో పంటలు పండించవచ్చని నిర్ణయం తీసుకోగా ఆ మేరకు రైతులు వరిసాగుకు సన్నదమవుతుంటే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రైతులను బెదిరింపు దోరణితో మాట్లాడటం సరైన పద్ధతి కాదన్నారు. కావలి కాలువ, కాలువ కింద ఆయకట్టు, చెరువులపై అవగాహన లేకుండా ఈ వ్యాఖ్యలు చేసినందుకు అతనిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కావలి కాలువ ఆయకట్టు రైతులకు అన్యాయం చేస్తున్నారని, వారి గురించి పట్టించుకోవడం లేదని కొందరు పనిగట్టుకొని ప్రచారం చేస్తున్నారన్నారు. 2019 నుండి 2022 సంవత్సరం వరకు ఐఎబితో సంబంధం లేకుండా సాగునీరు అందించిన ఘనత ఎమ్మెల్యేకి దక్కుతుందన్నారు. ఈ సమావేశంలో నాగులవరం సొసైటీ అధ్యక్షులు సుంకే మాల్యాద్రినాయుడు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొర్సిపాటి మాధవరెడ్డి, పార్టీ సీనియర్ నేతలు టి.పెంచలయ్య, టి.రమణయ్యానాయుడు, మేకల శ్రీనివాసులు, ఉప్పాల మాచర్ల, ఎంపిటిసిలు అమిరిశెట్టి వెంకయ్య, ఎ.కె.సుందర్‌రాజ్, మల్లి మోహన్, కోఆప్షన్ సభ్యులు నాయబ్ రసూల్, పాశం రవీంద్రబాబు, ఎస్.కె.షమీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవికి ఘన నివాళులు



**బిట్రగుంట, డిసెంబరు 15 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణకు కారకులైన అమరజీవి పొట్టి శ్రీరాములుకు బోగోలు మండలంలో శుక్రవారం పలువురు ఘనంగా నివాళులర్పించారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా జువ్వలదిన్నెలోని అమరజీవి స్మారక భవనంలో పసుపులేటి సుధాకర్‌రావు ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి సుధాకర్‌రావుతో పాటు ట్రస్ట్ సభ్యులు పసుపులేటి వెంకటేశ్వర్లు, పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భాషా సంయుక్త రాష్ట్రాల కోసం పాటుపడిన ఆయన త్యాగనిరతిని కొనియాడారు. తహశీల్దార్, ఎంపిడివో కార్యాలయాలలో కూడా అది.కారులు అమరజీవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## నాగులవరంలో మెగా వైద్య శిబిరం



**బిట్రగుంట, డిసెంబరు 15 ప్రభాతవార్త** బోగోలు మండలం నాగులవరం గ్రామంలోని వడ్డిపాళెంలో శుక్రవారం పసుపులేటి సుధాకర్‌రావు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం మెగా వైద్య శిబిరం జరిగింది. ఈ శిబిరాన్ని కావలి పట్టణానికి చెందిన సీనియర్ వైద్యులు డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు ప్రారంభించి ఆయన ఆధ్వర్యంలోని పలు విభాగాలకు చెందిన వైద్యులు 330 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రభాకర్‌నాయుడు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అందరికి వైద్యం అందించాలనే ఉద్దేశంతో పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చేపడుతున్న ఈ కార్యక్రమాల్ని ఆయన ప్రశంసించారు. వడ్డిపాళెంలోని రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీతో పాటు భోజన సదుపాయాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పసుపులేటి వెంకటేశ్వర్లతో పాటు డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ శివకుమార్, డాక్టర్ వినయ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజనులకు తుఫాన్ సాయం



**మనుబోలు, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** మండలంలోని వెంకన్నపాళెం గ్రామంలో శుక్రవారం మి చౌంగ్ తుఫాన్ భాధితులైన గిరిజనులకు పరిహారం, ఫల సరుకులు పంపిణీ చేశారు. ఆ గ్రామ సర్పంచ్ తలారి పెంచలమ్మ అధ్యక్షతన వైకాపా నేత అడపాల శివకుమార్‌రెడ్డి చేతుల మీదుగా 2500 రూపాయల నగదు, ఎర్రగడ్డలు, ఉల్లగడ్డలు, పామాయిల్ నూనె ప్యాకెట్, 25 కెజీల బియ్యం ను పంపిణీ చేశారు. రాష్ట్ర వ్యవసాయా మంత్రివర్యులు కాకాని గోవర్ధన్‌రెడ్డి కృషి వల్ల గ్రామంలోని 40 గిరిజన కుటుంబాలకు తుఫాన్ ఆర్థిక సాయం అందజేసినట్లు తెలిపారు. తమకు పరిహారం అందజేసిన మంత్రికి, సర్పంచ్ పెంచలమ్మకు, శివకుమార్‌రెడ్డి కు గిరిజనులు ధన్యవాదాలు చెప్పారు. ఈ కార్యక్రమములో విఆర్‌ఓ భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

## కారు ప్రమాదం ఎన్నారై కు గాయాలు



**మనుబోలు, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** చెన్నై కలకత్తా జాతీయరహదారిపై పల్లెరుచులు హోటల్‌వద్ద వేగంగా వెళ్తున్న కారు ముందు వెళ్తున్న మరో కారును, లారీని ఢీకొంది. ఈ ప్రమాదంలో నెల్లూరు నగరానికి చెందిన పార్లపల్లి శ్రీనివాసరావు, పద్మ దంపతులు, వీరి కుమారుడు అఖిల్ గాయపడ్డారు. అమెరికా నుండి ఇటీవలే వచ్చి తిరిగి అమెరికాకు వెళ్ళేందుకు రేణిగుంట విమానాశ్రయానికి వెలుతుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఆ సమయంలో నాయుడుపేట డిఎస్పీ అటు వైపు వెళ్తు ప్రమాదాన్ని గమనించారు. వెంటనే గాయపడిన వారిని దగ్గరుండి అంబులెన్స్‌లో నెల్లూరు అపోలో వైద్యశాలకు తరలించేందుకు సహాయ పడ్డాడు. మనుబోలు ఎస్సై అజయ్‌కుమార్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో అమరజీవి వర్దంతి



కావలి, డిసెంబరు 15 ప్రభాతవార్త కావలి పట్టణ శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో శుక్రవారం అమరజీవి పొట్టి శ్రీరాములు వర్దంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల గౌరవసలహాదారుడు నందనవనం మధుసూదనరావు మాట్లాడారు. ఆంధ్ర రాష్ట్రం కోసం ఆయన ప్రాణాల్ని అర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అన్నారు. గాంధీ మార్గంలో పయనిస్తూ ఆశయ సాధన కోసం పనిచేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శ్రీకర్ల వెంకయ్య, డైరెక్టర్స్ పి.వి.ఎస్.ప్రసాద్, యం.కొండయ్య, ప్రిన్సిపాల్ టి.వి.లుకోధర్, అధ్యాపకులు కాంతారావు, మోహన్‌రావు, ఎస్.కె.రఫి, అక్బర్ జాన్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## గురువిందపూడిలో భారత్ వీక్షిత్ సంకల్ప యాత్ర



**మనుబోలు, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** మండలంలోని గురువిందపూడి గ్రామంలో శుక్రవారం సర్పంచ్ మన్నేమాల సమతారెడ్డి అధ్యక్షతన భారత్ వీక్షిత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యాక్రమాలు ఆయుష్మాన్‌భారత్, ఉజ్వల గ్యాస్, ఐసిడిఎస్ బాలపోషణ పథకాలను గురించి అధికారులు వివరించారు. అనంతరం ఆయుష్మాన్‌భారత్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో ఎం పిడిఓ జివిఎస్వి ప్రసాద్, వ్యవసాయాధికారి షేక్ జకీర్, హౌసింగ్ ఎఈ రవికుమార్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమణమ్మ, వైకాపా నేత మన్నేమాల సుధీర్‌రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు ఒడూరు శ్రీనివాసు లురెడ్డి, నాయకులు బోలా శ్రీనివాసులు, పెనమల్లి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా వైకాపా ప్రభుత్వం



**వరికుంటపాడు, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** మిచౌంగ్ తుఫాన్‌లో తీవ్రంగా నష్ట పోయిన ప్రతి రైతుకు వైకా పా ప్రభుత్వం అండగా నిలుస్తుందనీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ముందుగా అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం శుక్రవారం మండలంలోని విరువూరు రైతు భరోసా కేంద్రం పరిధిలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సుమారు 180 మంది రైతులకు సంబందించి ఆరు వందల ఎకరాల్లో సాగుచేసిన శనగ పంట దెబ్బతిన్నదనీ రైతులు మేకపాటి రాజగోపాల్‌రెడ్డి దృష్టికి రెండు రోజులు క్రితం తీసుకుపోగా, ప్రత్యేక చోరవ చూపిన ఆయన వెంటనే రాష్ట్ర వ్యవసాయాశాఖామాత్యులు కాకాని గోవర్ధన్‌రెడ్డి నీ కలిసి రైతులకు అండగా నిలవాలనీ కోరడంతో స్పందించిన మంత్రి కాకాని వెంటనే రైతులకు 80శాతం సబ్సిడితో శనగ విత్తనాలను గంటల వ్యవధిలోనే అందించారనీ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి స్వయంగా సభలో వెల్లడించడం వైకాపా ప్రభుత్వం రైతు క్షేమం కోసం ఎంత కృషి చేస్తుందో అర్థం అవుతుంది. ఈ సందర్భంగా ఆర్‌బికెలో జరిగిన విత్తనాల పంపిణీ కార్యక్రమములో నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ తను అడిగిన వెంటనే రైతులకు సాయం అందించిన మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినీయోగం చేసుకొని తిరిగి మరలా పంటను వేసుకోవాల న్నా రు. ప్రస్తుతం మండలంలో నష్ట పోయిన వారి కోసం ప్రభుత్వం 240 క్వింటాలను అందజేసిందన్నారు. ఈ కార్యక్రమములో మాజీ ఎఎంసి చైర్మన్ షేక్ అలీఅహ్మద్ మాట్లాడుతూ రైతుల కోసం నిరంతరం కృషి చేస్తున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి కి మండల ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్థానిక వైకాపా నేతలు రాజగోపాల్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. అలాగే మండల వ్యవసాయాధికారి రవికుమా ర్, విఎఎ శారదలు ఆయన పూలమాలలు, శాలువ తో సన్మానించారు. ఈ కార్యక్రమములో మండల పార్టీ కన్వీ నర్ మందలపు తిరుపతినాయుడు, సొసైటిచైర్మన్ గుంటుపల్లి రామాంజనేయులు, సొసైటి డైరెక్టర్ జక్కం శ్రీని వాసులు రెడ్డి, వైకాపా జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌లు మాగంటి శ్రీనివాసులు, దొంతిరెడ్డి జయసిం హారెడ్డి, నేతలు పాలకొల్లు తిరుపతిరెడ్డి, నర్సారెడ్డి, గొను శ్రీకాంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటరమణ య్య, ఆంజనేయరెడ్డి, రాయవరపు మధు సూధన్‌రావు, మేడసాని చెన్నకేశవులు, దారపునేని చెన్నరాయుడు, ఎల్‌ఐసి నారాయణ, జాజం వెంకటేశ్వర్లు, కాలె రమేష్, కాలె వెంకటేశ్వర్లు, అంబటి రాజేష్, తాతపూడి మోహన్, బాలకృష్ణ ఎంఎల్‌వో నారాయణరాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబును కలిసిన టిడిపి నేతలు



**వరికుంటపాడు, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** ఉదయగిరి శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ తీర్థం తీసుకున్నారు. ఈ మహోత్తర కార్యాక్రమానికి వరికుంటపాడు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ చంద్రా మధుసూధన్‌రావు, ప్రధాన కార్యదర్శి పోలుబోయిన శ్రీకాంత్ యాదవ్, తెలుగుయువత అధ్యక్షుడు ముజ్జే లక్ష్మినారాయణ, మాజీ మండల కన్వీనర్ చంద్రా వెంకయ్య, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు ఆరికొండ వెంకటరత్నం తదితరులతో పాటు, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి అనుచరులు, ఆత్మీయులు పెద్ద ఎత్తున తరలి వెళ్ళి చంద్రబాబునాయుడు ను కలిసి పుష్పగుచ్ఛాలు ఇచ్చి పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించా రు. మండలంలో పార్టీ స్థితిగతుల పై సమాచారాన్ని చంద్రబాబు ఆరా తీసారనీ టిడిపి మండల కన్వీనర్ చంద్రా మధుసూధన్‌రావు ప్రభాతవార్తతో పంచుకున్నారు.

## తుఫాన్ బాధిత రైతులకు నష్టపరిహారం చెల్లించండి



**నెల్లూరు టౌన్, డిసెంబర్ 15, ప్రభాతవార్త** ఇటీవల జిల్లాలో సంభవిం చిన తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతాంగానికి తక్షణమే పూర్తి స్థాయి లో నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వుల్లిపాయల శంకరయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన నెల్లూరులోని బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో శంకరయ్య మా ట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి తుఫాన్ సాయం పూర్తి స్థా యిలో అందించాలని డిమాండ్ చేశారు. వరి, అరటి, పత్తి, మిరప, ని మ్మ ఇలా అనేక రకాల పంటల రైతులు పూర్తి స్థాయిలో నష్టపోయినం దున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి స్థాయిలో ప్రతి ఒక్క రైతుకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. అదే విధంగా తుఫాన్ కారణంగా దెబ్బతిన్న రైతులకు ప్రత్యేకంగా బ్యాంకు రుణాలు ఇవ్వాలని, రైతులు వేసే ప్రతి పంటకు ఇన్సూరెన్స్ ఏర్పాటు చేయాలని అన్నారు.

## దివ్యాంగులకు దాతల సహకారం అభినందనీయం



**బుచ్చి డిసెంబర్ 15 ప్రభాతవార్త** దివ్యాంగులకు అండదండలు అందించాల్సిన బాధ్యత అందరిపైన ఉందని ఎంపిడిఒ డి.వి.నరసింహారావు అన్నారు. భవితా కేంద్రంలో శుక్రవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు తన తండ్రి దర్శి లక్ష్మీనరసయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు దర్శి బాల నరసింహరావు, ఆయన సతీమణి శిరిషా టిపిన్ క్యారియర్స్ పంపీణి చేయడం అభినందనీయమని అన్నారు. తల్లిదండ్రులకు, పిల్లలకు బోజనం ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల కె.వి శ్రావణ్‌కుమార్‌ని, ఎస్ హజరత్‌బాబును ప్రత్యేకంగా అభినందించారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు ఎం.దిలీప్‌కుమార్, పాతపాటి వెంకటరత్నం, ప్రభుత్వ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సాబీహాతాజ్, జిల్లా రిసోర్స్‌గ్రూప్ సభ్యులు గండికోట సుదీర్‌కుమార్, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు ఫైడా రవీంద్రబాబు, సప్తగిరి వెంకటేశ్వర్లు, తిరివీధిరాజా, సహిత విద్యా ఉపాధ్యాయులు బి.శ్రీనివాసులురెడ్డి, సిహెచ్ శేషమ్మ, తల్లిదండ్రులు, విద్యార్ధులు పాల్గొన్నారు.

## టిడిపి తీర్థం పుచ్చుకున్న వైసిపి నాయకులు



**విడవలూరు, డిసెంబర్15, ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కోవూరు నియోజకవర్గ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి సారధ్యంలో 200మంది వైకాపా నాయకులు పార్టీ జాతీయ కార్యాలయంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. కోవూరు నియోజకవర్గ పరిధిలోని కోవూరు మండలం వేగూరు గ్రామ సర్పంచ్ కరేటి అమరావతి, కరేటి శ్రీనివాస్, బుచ్చిరెడ్డిపాలెంకు చెందిన తిరువాయిపూడి నందకుమార్, తలమంచి గ్రామానికి చెందిన పిట్టి సూర్యనారాయణ, విడవలూరు మండలం దంపురు గ్రామానికి చెందిన చేవూరు రాంప్రసాద్, పెనుబల్లి గ్రామానికి చెందిన గుమ్మా సుధాకర్లను కండువాకప్పి పార్టీలోకి నారా చంద్రబాబునాయుడు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి చెముకుల కృష్ణచైతన్య తదితరులు పాల్గొన్నారు.

## సాబ్జీ మృతి బాధాకరం

**నెల్లూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త-వైద్యం** తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పీడీఎఫ్ శాసనమండలి సభ్యులు సాబ్జీ మృతి బాధాకరమని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సాబ్జీ నిరంతరం ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేశారన్నారు. ఉపాధ్యాయుల హక్కుల కోసం శాసనమండలి సభలో వినిపించే గొంతు మూగబోయిందన్నా రు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే సాబ్జీకి నివా ళులర్పిస్తున్నానని, ఆయన నా ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నానని ఆ ప్రకటనలో అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు.

**కావలెను**

నెల్లూరు నందు గల మా కంపెని NGN Health Care India Pvt.Ltd లో పని చేయుటకు ఆసక్తి గల Medical Representatives కావలెను. వింజమూరు పరిసర ప్రాంతాలు మరియు తిరుపతి చిత్తూరు పరిసర ప్రాంతాలలో వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
విద్యార్హత : ఇంటర్, ఏదైన డిగ్రీ
జీతం 14,000/- నుండి 20,000/- ఇవ్వబడును.
వివరాలకు సంప్రదించండి...
సెల్ : 9010345117, 9010345118

## దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేసిన ఇన్నర్‌వీల్ క్లబ్



**కావలి రూరల్, డిసెంబరు 15 ప్రభాతవార్త** రోటరీ క్లబ్ అనుబంధ సేవా సంస్థ కావలి ఇన్నర్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షురాలు లోకంపోకడ రామచంద్రరావు సతీమణి రామచంద్రుని భారతి సహకారంతో శుక్రవారం దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. జాతీయ దివ్యాంగుల వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి, కావలి ముసునూరు దివ్యాంగుల కాలనీ అధ్యక్షులు మండవ వెంకట్రావు పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్నర్‌వీల్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుకాలు రామచంద్రుని భారతి, మాజీ అధ్యక్షురాలు కావలి ఏరియా వైద్యశాల విశ్రాంత మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నాగమణి, అప్పల మమత, అధ్యక్షురాలు షేక్ రబీనా సుల్తానా, కార్యదర్శి బత్తుల ప్రమీల, సభ్యురాలు జమునలు పాల్గొన్న దివ్యాంగులకు దుప్పట్లు అందజేసి మాట్లాడారు. రోటరీ క్లబ్ అనుబంధ సంస్థ అయిన మహిళా విభాగానికి ఇన్నర్‌వీల్ క్లబ్ 2013లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ క్లబ్ ద్వారా ప్రతి నెల ఏదో ఒక సేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా ఈ నెలలో దివ్యాంగులు చలిలో ఇబ్బందిపడకుండా వుండేందుకు దుప్పట్లు పంపిణీ చేయడం సంతోషంగా వుందన్నారు. రానున్న రోజుల్లో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టి మరెందరికో సేవ చేయడం జరుగుతుందని తెలిపారు. మండవ వెంకట్రా వు మాట్లాడుతూ గతంలో కూడా ఇన్నర్‌వీల్ క్లబ్ దివ్యాంగులకు రెండుసార్లు సహాయ సహకారాలు అందించడం జరిగిందని మరలా కూడా వారు ఈ రోజు ఈ కార్యక్రమం నిర్వహించడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## నిండు గర్భిణీ గిరిజన మహిళకు సంయుక్త సేవా సంస్థ చేయూత

**కావలి రూరల్, డిసెంబరు 15 ప్రభాతవార్త** నిండు గర్భిణీ గిరిజన మహిళ యేసురాణికి సంయుక్త సేవా సంస్థ చేయూతనందించింది. యేసురాణి దంపతులు కూలి పనులు చేసుకుంటూ సొంత ఇల్లు కూడా లేక పట్టలు కట్టుకొని జీవనం సాగిస్తూ ఎన్నో ఇబ్బం దులు పడుతున్న విషయాన్ని ల్యాబ్ టెక్నీషియన్ హరీష్ మానవా దృక్పదంతో సంయుక్త సేవా సంస్థ వ్యవసాయ అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సంయుక్త సేవా సంస్థ కార్యాల యంలో శుక్రవారం విశ్రాంత అధ్యాపకులు యం.వి.ప్రసాదరావు దాతృత్వంతో ఒక మంచం, మరి కొందరు దాతలు జశ్వత్ డానియేల్, ఒ.శ్రీనివాసులు, కె.శ్రీనివాసులు, మానస, లిఖిత, శాంతివర్ధన్ సహకారంతో బియ్యం, నిత్యావసర వస్తువులు, ఆర్థిక సాయం వారికి అందజేశారు. విశ్రాంత వసతి గృహ సంక్షేమాధికారి షేక్ ఖాదర్‌బాష, సంయుక్త సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు పగులగొడితే కేసులు నమోదు చేయాలి



**కావలి రూరల్, డిసెంబరు 15 ప్రభా తవార్త** నాయకులు, వాలంటీర్లు అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులగొడితే వారిపై కేసులు నమోదు చేయ డానికి కూడా వెనుకాడవద్దని కాంగ్రెస్ పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్, ప్ర ముఖ న్యాయవాది చింతాల వెంకట్రావు అంగన్‌వాడీలకు పిలుపునిచ్చారు. సమ స్యల పరిష్కారం కోరుతూ గత నాలుగు రోజులుగా అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె కు కాంగ్రెస్ పార్టీ సంఘీభావం తెలిపింది. కావలి ముసునూరులోని ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న అంగన్‌వా డీలకు శుక్రవారం చిం తాల వెంకట్రావు మద్దతు తెలిపారు. అనంతరం చింతాల మాట్లాడారు. అంగన్‌వాడీల న్యాయమైన కోర్కెలు వైసిపి ప్రభుత్వం తీర్చకుండా మొండిగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. వారి సమస్యలు పరిష్కరించాలన్న ఉద్దేశం ప్రభుత్వానికి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా మీకు అండగా వుండి రక్షణ కల్పిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీరాష్ట్ర అధికార ప్రతినిధి లేళ్ళపల్లి సురేష్‌బాబు, పట్టణఅధ్య క్షులు అనుమాలశెట్టి వాసు, బోగోలుమండల అధ్యక్షులు వెంకట్రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి



**వింజమూరు, డిసెంబర్15, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని శుక్రవారం స్థానిక వింజమూరులోని బంగ్లాసెంటర్‌లో అంగన్‌వాడీ కార్యకర్తలు మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. ఈసందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు సీతాదేవి, కార్యదర్శి మమత, సిఐటియు నాయకులు భాస్కర్‌రెడ్డి లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు అంగన్‌వాడీ అక్కచెల్లెమ్మలకు పక్కరాష్ట్రం కన్నా అధికంగా వేతనాలు ఇస్తామని జగన్మోహన్‌రెడ్డి హామీ ఇచ్చి నేడు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఇచ్చిన హామీలు నీటిమీద రాతలుగా మిగిలిపోయాయన్నారు. అంగన్‌వాడీలకు గ్రాడ్యుటీ అమలు చేయాలని అత్యున్నత న్యాయ స్థానం తీర్పు ఇచ్చినప్పటికీ నేటికీ అమలు చేయలేదన్నారు. మినీసెంటర్లను మెయిన్‌సెంటర్‌లుగా మారుస్తానని, హెల్పర్లకు ప్రమోషన్లకు ఎటువంటి నిబంధనలు లేకుండా చేస్తామని చెప్పి నేడు అంగన్‌వాడీ సెంటర్ల నిర్వహణకు కార్యకర్తలే పెట్టుబడులు పెట్టుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈకార్యక్రమంలో వింజమూరు సెక్టార్ లీడర్ శారద, చాకలికొండ సెక్టార్ లీడర్ శ్రీదేవి, కలిగిరి సెక్టార్ లీడర్ మంజుల, కొండాపురం సెక్టార్ లీడర్లు శ్రీదేవి, పావని, యుటిఎఫ్ మండల అధ్యక్షుడు ఆర్.వెంకటేశ్వర్లురెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.వీరాంజనేయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

## తన గెలుపుకు బీద మస్తాన్‌రావు పెద్దన్న పాత్ర పోషిస్తారు



**కావలి, డిసెంబరు 15 ప్రభాతవార్త** రానున్న ఎన్నికలలో కావలి అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా తన గెలుపు కోసం రాజ్యసభ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావు పెద్దన్న పాత్ర పోషిస్తారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం కావలి మున్సిపాల్టీ పరిధిలోని 16వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. గురువారం తాడేపల్లి సియం క్యాంప్ కార్యాలయంలో జరిగిన సమావేశంపై కావలి నియోజకవర్గంలో రకరకాల పుకార్లు షికార్లు చేస్తున్నాయన్నారు. అందుచేత జరిగిన వాస్తవాలు ప్రజలు ముందు వుంచుతున్నానన్నారు. తాడేపల్లి సియం క్యాంప్ కార్యాలయంలో తాను, రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీద మస్తాన్‌రావు, రాష్ట్ర ఆప్కాప్ చైర్మన్ కొండూరు అనిల్‌బాబు, ఎంపి మిథున్‌రెడ్డిలతో కలిసి సియం ఓఎస్‌డి కృష్ణమోహన్‌రెడ్డి, ధనుంజయరెడ్డి, ఐప్యాక్‌కు సంబంధించిన రుషితో సమావేశం జరిగిందన్నారు. కావలి ఎమ్మెల్యే అభ్యర్థిగా మూడో సారి ముచ్చటగా పోటీ చేస్తున్నానని తన గెలుపు కోసం బీద మస్తాన్‌రావు పెద్దన్నగా వ్యవహరిస్తారని ఎమ్మెల్యే తెలిపారు. తనకు, కొండూరు అనిల్ మధ్య మనస్పర్ధలు ఏర్పడ్డాయని ఇద్దరిని కలిసి పనిచేసుకోవాలని చెప్పడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికలలో 50 వేల మెజార్టీతో తన గెలుపు ఖాయమని ఎమ్మెల్యే ప్రతాప్‌కుమారెడ్డి తెలిపారు. నెల్లూరులో జరిగిన సమావేశంలో కూడా కావలిలో తన పేరే ప్రకటించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నుంచి వైసిపిలో చేరారు. వారందరికి ఎమ్మెల్యే కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్‌యాదవ్, జెడ్పీటీసీ సభ్యులు జంపాని రాఘవులు, వైసిపి నేతలు పేరం వెంకటేశ్వర్లు, పందిటి కామరాజు, కనపర్తి రాజశేఖర్, చెన్ను ప్రసాద్‌రెడ్డి, కలికి శ్రీహరిరెడ్డి, సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహశీల్దార్ పొనుగోటి వెంకట్రామిరెడ్డి, నాగాచారి, ఆత్మకూరి రాజేష్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిరస్మరణీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు





**బుచ్చి, డిసెంబర్ 15 ప్రభాతవార్త** ఆంధ్రరాష్ట్ర అవతరణకోసం అసువులు బాసిన మహోన్నత వ్యక్తి అమర జీవి పొట్టి శ్రీరాములు అని బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ కొని యా డారు. బుచ్చిరెడ్డిపాళెం చెన్నూరు రోడ్డులోని అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద పాన్‌బ్రోకర్స్ అసోసి యేషన్ ఆద్వర్యంలో దర్శిబాలు అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతు అమరజీవి స్వగ్రామం నెల్లూరు జిల్లాలోని కావలి దగ్గర జువ్వలదిన్నె ఆమె తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకోసం బాషాప్రయుక్త రాష్ట్రం కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి అసువుల బాసిన మహోన్నత వ్యక్తి అని ఆమె ప్రశంసిం చా రు. అంటరాని తనం నిర్మూలన కోసం పోరాడిన మహనీయుడు అని ఆమె తెలిపారు. అమరజీవి పొట్టి శ్రీరా ములు జాతిపిత మహాత్మాగాంధీతో కలిసి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. క్విట్ ఇండియా ఉద్యమంలో కూడా పోరాడారు. ఆయన జైలుకూడా వెళ్లారు. మహాత్మాగాంధీకి అమరజీవి పొట్టి శ్రీరాములు అంటే ఇష్టం. దేవాలయాలలో హరిజనుల ప్రవేశం కోసం నిరాహారదీక్ష చేసిన మహానుబావుడు అని ఆమె కొనియాడారు. ఈకార్యక్రమంలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్దులకు పరిక్ష అట్టలు, పెన్నులు, నోటిబుక్స్ పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో జొన్నవాడ దేవస్దానం చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు, కౌన్సి ల ర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ, కౌన్సిలర్ రాచూరు సత్యనారాయణ, కౌన్సిలర్ బిట్రగుంట ప్రమీలమ్మ, ఆర్యవైశ్య నేతలు తిరివీధి రాధాకృష్ణయ్య, ఇనుగూరు బాలయ్య, పాన్‌బ్రోకర్స్ అసోసియేషన్ సెక్రటరీ కృష్ణం సురేష్, కోశాధికారి అచ్యుత్ బాలయ్య, ఇనుగూరు సుబ్బారావు, దర్శి చిన నరసింహాలు, మహేష్, రాఘ వులు, లైన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ పైడా రవి, సరాబుసీతయ్య, బిజెపినాయకులు మాటేటి రత్న ప్రసాద్, గంజాం పెంచల ప్రసాద్, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గండికోట సుధీర్‌కుమార్, పలువురు ఆర్యవైశ్యులు, లైన్స్‌క్లబ్ మెంబర్లు బి.ఎం, తిరివీధిరాజా, సి.వి.ఆర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత అంబులెన్స్‌ను ప్రారంభించిన డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి



**నెల్లూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త- వైద్యం** సంస్కార సేవ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు చేవూరి వెంకటస్వామి ఏర్పాటు చేసిన ఉచిత అంబులెన్స్‌ని దర్గామిట్టలో ఉన్న సర్వజన ప్రభుత్వ పెద్ద ఆసుపత్రి ప్రాంగణంలో శుక్రవారం నగర డీఎస్పీ డి. శ్రీనివాస్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభిం చా రు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లా డుతూ అంబులెన్స్ సర్వీసులో అనుభవం ఉన్న చేవూరి వెంకట స్వామి పేద ప్రజలకు ఉచిత సేవలు అందించాలని ఆలోచనతో ట్రస్టును ఏర్పాటు చేసి ఈ ట్రస్టు ద్వారా పేద ప్రజలకు సేవలను అందించడం అభినందనీయమని వెంకటస్వామిని కొనియాడారు. అనంతరం వెంకటస్వామి మాట్లాడుతూ ఈ అంబులెన్స్ పెద్ద ఆసుపత్రి ప్రాంగణంలోనే ఉంటుందని, ఎవరైనా ఈ ఆసుపత్రి నుండి నగరంలో ఉన్న ఏ ఆసుపత్రికైనా ఈ అంబులెన్స్‌లో ఉచితంగా రోగిని తీసుకెళ్లవచ్చని తెలిపారు. ఈ ఉచిత అంబులెన్స్ ప్రత్యేకించి నగరం వరకు మాత్రమేనని ఆయన వెల్లడించారు. పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## విజయవంతంగా ఇంధన వారోత్సవాలు



**నెల్లూరు డిసెంబర్ 15, ప్రభాతవార్త-వైద్యం** జిల్లావ్యాప్తంగా ఈనెల 14 నుండి 20వ తారీఖు జరగనున్న ఇంధన పొదుపు వారోత్సవాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని ఏపీఎస్పీడిసీఎల్ ఎస్ఈ వి విజయన్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కరంటు ఆఫీసు సెంటర్లో ఉన్న విద్యుత్‌భవన్‌లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయన్ మాట్లాడుతూ రాబోయే కాలంలో విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇంధన పొదుపు చర్యల ఆవశ్యకతను వారోత్సవాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. శనివారం విద్యుత్‌శాఖ ఉద్యోగులతో విద్యుత్ ఉద్యోలతో విద్యుత్‌భవన్ నుండి కస్తూర్బా కళాపరిషత్ వరకు ర్యాలీ జరుగుతుందని, ఈ ర్యాలీ మధ్యాహ్నం 4గంటలకు జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ రోణంకి ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. ర్యాలీలో సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొంటారని విజయన్ తెలియచేశారు.

## శ్రీ కోదండరామ స్వామి శాంతి కళ్యాణం నేడు



**కోవూరు, డిసెంబరు 15ప్రభాతవార్త :** కోవూ రులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో మార్గశిర శనివారం పర్వదినం సందర్భంగా సీతారాముల శాంతి కళ్యాణం కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆలయంలో ఆయన మాట్లాడుతూ శనివారం స్వామివారికి అభిషేక కార్యమ్రాలు, హోమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వ హించడం జరుగుతుందన్నారు. శనివారం సాయంత్రం 7 గంటలకు సీతారాముల కళ్యానాన్ని నిర్వహించడం జరుగుతుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడమే కాకుండా తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కృష్ణారెడ్డి , ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్ స్వామి, తదితరులు ఉన్నారు.

## నలంద ఈటెక్నో పాఠశాలలో ఫుడ్ ఫెస్టా



**కావలి, డిసెంబరు 15 ప్రభాతవార్త** కావలి పట్టణ వెంగళరావునగర్‌లోని నలంద ఈటెక్నో పాఠశాలలో శుక్రవారం ఫుడ్ ఫెస్టా-2023 కార్యక్రమాన్ని ఘ నంగా నిర్వహించారు. అ మ్మ కు వందనం పేరుతో విద్యార్థులు వారి మాతృ మూర్తులకు పాదాలు కడిగి నమస్కారం చేశా రు. అనంతరం విద్యార్థుల మాతృ మూర్తులు తయారు చేసిన వంటకాల్ని స్టాల్స్‌లో ఏ ర్పాటు చేసి ప్రదర్శించారు. ఫుడ్ ఫెస్టా న్యాయ నిర్ణే తలుగా డాక్టర్ మురళీమనోహర్‌బాబు, డాక్టర్ నరేంద్రలు వ్యవహరించి మాట్లాడారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలన్నారు. పిల్లలు మారం చేసినా జంక్ ఫుడ్స్‌ని అలవాటు చేయవద్దన్నారు. వాటి వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. నలంద విద్యాసంస్థల చైర్మన్ యం.డి.మజహర్, డైరెక్టర్లు వసీమ్, ఫహీమ్, ప్రిన్సిపాల్ ఫరిదాబేగం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి మాతృమూర్తులు పాల్గొన్నారు.

## సంగంలో ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి



**సంగం డిసెంబర్ 15 ప్రభాతవార్త** ఆంధ్రరాష్ట్ర అవత రణకోసం అమరజీవి పొట్టిశ్రీరాములు త్యాగం చిరస్మరణీయమని తహసిల్దారు నాగరాజు పేర్కున్నారు. శుక్రవారం పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా తహసిల్దారు కార్యలయం వద్ద ఆర్యవైశ్యుల ఆద్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు గొప్ప త్యాగ మూర్తి అని బాషా ప్రయుక్త రాష్ట్రాల ఆద్యుడని కొనియాడారు. పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16 జన్మంచి 1952 డిసెంబర్15 న అమరులైయ్యారని అన్నారు. ఆంధ్రరాష్ట్ర సాధనకోసం 58 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలు అర్పించి అమరజీవి పొట్టిశ్రీరాములు మహాపురుషుడని ,ఆయన త్యాగం చిరస్మరణీయమని అన్నారు ఈకార్యక్రమంలో ఆర్యవైశ్యనేతలు, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## తాము చేపడుతున్న సమ్మెకు అధికారులే బాధ్యత వహించాలి



**కావలి, డిసెంబరు 15 ప్రభాతవార్త** డిమాండ్ల సాధనలో భాగంగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల సమస్యలు పరిష్కరించకపోగా సమ్మెను విఫలం చేసేందుకు అంగన్‌వాడీ సెంటర్ల తాళాలను పగు లగొట్టి సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లకు అప్పగించడం దుర్మార్గమని టీచర్లు, హెల్పర్లు హెచ్చరికలు చేశారు. అంగన్‌వాడీ సెంటర్లలో రికార్డులు, గ్యాస్, నిత్యావసర వస్తువులు, ఇతర సామాగ్రి వున్నాయని వీటిలో ఏ ఒక్కటి తగ్గినా ప్రభుత్వాధికారులదే బాధ్యత అని హెచ్చరించారు. శుక్రవారం కావలి ఆర్డీవో శీనా నాయక్‌ను కలిసి సిఐటియు నేతలు, అంగన్ వాడీ టీచర్లు, హెల్పర్లు వినతి పత్రం అందజేశారు. అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల కోర్కెలను పరిష్కరించాలని ప్రభుత్వం దృష్టికి ఎన్ని సార్లు తీసుకెళ్లినా స్పందించలేదన్నారు. దీంతో 12వ తేది నుండి అంగన్‌వాడీ సెంటర్లకు తాళాలు వేసి నిరవధిక సమ్మెను కొనసా గిస్తున్నామని టీచర్లు, హెల్పర్లు తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తన మొండి వైఖరిని విడనాడి తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు గౌరవాధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు టి.మాల్యాద్రి, సిఐటియు నేత వై.కృష్ణమోహన్, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు టి.రఘు రావమ్మ, కె.విజయలత, కె.సుభాషిణి, టి.కళావతి, జి.వరలక్ష్మి, పద్మకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## జడ్‌పీలో మహనీయుడికి ఘన నివాళులు



**నెల్లూరు అర్బన్, డిసెంబర్15, ప్రభాతవార్త** జిల్లా పరిషత్ కార్యాలయంలో శ్రీ పొట్టి శ్రీరాములు 71వ వర్థంతి సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, సీఈఓ చిరంజీవి మహనీయుడి చిత్రపటానికి పూలమాల లు వేసి నివాళులు అర్పించారు. జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయ పరిపాలనా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆశావర్కర్లు 36గంటల ధర్నా



**నెల్లూరు అర్బన్, డిసెంబర్15, ప్రభాతవార్త** ఆశా వర్కర్ల కనీస వేతం 26వేలు ఇవ్వాలని, పని భారాన్ని తగ్గించాలని, టిఏ, డిఏలు ఇవ్వాలని, 10లక్షల గ్రూప్ ఇన్సూ రెన్స్, రిటైర్మెంట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ వద్ద తలపెట్టిన 36గంటల ధర్నాలో భాగంగా రెండోరోజు వంటవార్పు కార్యక్రమం ఆశావర్కర్ల యూనియన్ జిల్లా కమిటీ అధ్యర్యంలో నిర్వహించడం జరిగింది. గతంలో ప్రతిపక్షనేతగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర సందర్భంగా మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆశావర్కర్స్‌కి వేతనాలు పెంచుతామని, పనిభారం తగ్గిస్తామని, ప్రభుత్వఉద్యోగులుగా గుర్తిస్థామని చెప్పి నేడు ఆ హామీలు అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వైసీపీ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. ఆన్లైన్ వర్కర్స్‌తో పాటు 26రకాల రికార్డ్స్ కోని రాయాలని హింసిస్తున్నారు. ప్రతిరోజూ రిజిస్టర్లో సంతకాలు చేయాలని, హెల్త్ క్లీనిక్, సచివాలయాల్లో రోజంతా కూర్చోవాలని, మిగిలిన సమయంలో ఫీల్డ్ వర్క్ చేయాలని నిబంధనలకు భిన్నంగా వ్యవహరిస్తూ ఆశావర్కర్లపై తీవ్రమైన ఒత్తిడి తీసుకువస్తున్నారు. గతంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటిని తొలగించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆశా వర్కర్లకు న్యాయ కోర్కెలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## సిమెంట్‌రోడ్డుకు శంకుస్ధాపన చేసిన చైర్‌పర్సన్



**బుచ్చి డిసెంబర్ 15 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని 16 వవార్డులో 5 లక్షలు ఎంపి నిధుల నుండి మంజూరైన సిమెంట్‌రో డ్డుకు ,అలాగే పైడా రామయ్య సత్రం వీధిలో సిమెంట్‌రోడ్డుకు చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ టెంకాయకొట్టి శంకుస్దాపన చేశారు. ఈకార్యక్రమంలో చైర్‌పర్సన్ మాట్లాడుతు ఈ నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అలాగే ,కౌన్సిలర్ బిట్రగుంట ప్రమీలమ్మ, కౌన్సిలర్ రాచూరు సత్యనారాయణ కూడా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఏపీలో పారిశ్రామిక అభివృద్ధిపై ఎంపీ వేమిరెడ్డి ఆరా

**నెల్లూరు సిటీ, డిసెంబర్ 15, ప్రభాతవార్త** రాజ్యసభ సభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పార్లమెంటులోని రాజ్యసభలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పారిశ్రామిక రంగ అభివృద్ధికి కేంద్రం తీసుకుంటున్న చర్యలపై ప్రశ్నించారు. పరిశ్రమలు రాష్ట్ర అంశం అయినప్పటికి పారిశ్రామిక అభివృద్ధిని ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వాల ప్రయత్నాలకు కేంద్రం ఎలా సహాయం అందిస్తోంది..? 2019 నుండి రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ఏపీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు అనుబంధంగా కేంద్రం తీసుకున్న చర్యల వివరాలు తెలియజేయాలని కోరారు. రాష్ట్రాల్లో పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు పరిశ్రమలు, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక శాఖ(డీపీఐఐటీ) ద్వారా ఏమైనా పథకాలు అమలు చేస్తుందా..? అలా అయితే 2019 నుండి ఆంధ్రప్రదేశ్‌లో డీపీఐఐటీ అమలు చేస్తున్న పథకాలు/కార్యక్రమాల వివరాలు, 2019 నుండి ఆంధ్రప్రదేశ్‌లో డీపీఐఐటీ ద్వారా వివిధ పథకాల కింద మంజూరు చేయబడిన, విడుదల చేయబడిన మరియు వినియోగించబడిన నిధుల వివరాలు తెలియజేయాలని కోరారు. ఈ ప్రశ్నలకు కేంద్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ సహాయ మంత్రి శ్రీ సోంప్రకాష్ సమాధానం తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేసేందుకు ఇండస్ట్రియల్ కారిడార్ డవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ద్వాఆ 3 పారిశ్రామిక కారిడార్లు ఏర్పాటు అవుతున్నట్లు వివరించారు. చెన్నై- బెంగుళూరు ఇండస్ట్రీయిల్ కారిడార్(సీబీఐసీ) వైజాగ్-చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్(వీసీఐసీ) మరియు హైదరాబాద్-బెంగుళూరు ఇండస్ట్రీయల్ కారిడార్(హెచ్‌బీఐసీ) ద్వారా పరిశ్రమల ఏర్పాటును కేంద్రం ప్రోత్సహిస్తుందని సమాధానమిచ్చారు. ఇండస్ట్రీయల్ కారిడార్ డవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కింద 2019 నుంచి ఇప్పటి వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మొత్తం రూ.533.86 కోట్లను కేంద్రం విడుదల చేసిందన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాలు, రాష్ట్రాల్లో పారిశ్రామికీకరణకు కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు, విధానాలు అమలు చేస్తుందన్నారు. దేశంలో దేశీయ, విదేశీ పెట్టుబడులను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వ వివిధ శాఖలు, మంత్రిత్వ శాఖలు అనేక పథకాలను చేపట్టాయన్నారు. మేక్ ఇన్ ఇండియా, స్టార్ట్ అప్ ఇండియా, పీఎం గతి శక్తి, నేషనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పైప్‌లైన్(ఎన్‌ఐపీ), ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్(పీఎల్ఐ) పథకం, ఇండియా ఇండస్ట్రీయల్ ల్యాండ్ బ్యాంక్(ఐఐఎల్‌బీ), ఫారిన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అప్‌గ్రేడేషన్ స్కిమ్ (ఐఐయుఎస్/మోడిఫైడ్ ఐఐయుఎస్) మొదలైనవి ప్రధాన మౌలిక సదుపాయాల ఏర్పాటును సులభతరంగా చేస్తాయన్నారు. దీంతో పాటు దేశ వ్యాప్తంగా పారిశ్రామిక ప్రాజెక్టులను వేగవంతం చేసేందుకు ప్రాజెక్టు డవలప్‌మెంట్ సెల్(పీడీసీ) అనే ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ ఏర్పాటు చేయబడిందన్నారు. కేంద్ర, రాష్ట్రాల్లో పరిశ్రమలకు అనుకూలమైన వ్యాపార వాతావరణాన్ని సృష్టించేందుకు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విభాగం(ఈఓడీబీ) కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అంతే కాకుండా, ఇండస్ట్రీయల్ కారిడార్ డవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో భాగంగా, తయారీ రంగంలో వృద్ధిని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వాములతో పారిశ్రామిక కారిడార్లను వేగవంతం చేయడానికి భారత ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గ్రీన్ ఫిల్డ్ ఇండస్ట్రీయల్- వాక్-టు-వర్క్‌తో ప్లగ్-ఎన్-ప్లే మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. పారిశ్రామిక ఉత్పత్తిని విస్తరించడం, ఉపాధి అవకాశాలను పెంచడం, మెరుగైన జీవనం, సామాజిక సౌకర్యాలను అందించడం ఈ పారిశ్రామిక కారిడార్ల లక్ష్యంగా పేర్కొన్నారు.

## కేబినేట్ నిర్ణయాలు సర్వజన ఆమోదం

**ఆత్మకూరు ,డిసెంబర్15, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డిఅధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన కేబినేట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు సర్వజన ఆమోదమని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజాసంకల్ప పాదయాత్రలో ఇచ్చినమాట మేరకు సామాజికపించన్లు నగదును పెంచి అందజేస్తూ జనవరి నుండి 3వేల రూపాయలు అందజేయడంతో వృద్ధాప్య, వికలాంగుల, దివ్యాంగులకు ఇతర పించనుదారులకు మరింత ఆర్థిక భద్రత కల్పించినట్లు అవుతుం దనా న్నరు. ఇప్పటికే వైద్యరంగంలో అనేక సంస్కరణలు చేపట్టిన జగనన్న ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పరిధిని మరింత విస్తృతం చేసిందని ,25లక్షల వరకు పెంచడాన్ని కేబినేట్ ఆమోదించ్చిందని, 90శాతం కుటుంబాలకు ఆరోగ్యశ్రీ ద్వారా సేవలుపొందే అవకాశం కల్పించడం శుభపరిణామమన్నారు. ఆరోగ్యశ్రీకింద వైద్యం చేయించుకున్నవారికి రవాణాఖర్చులకి 300రూపాయలు అందజేయడం, ఆరోగ్యశ్రీకింద వైద్యం పొందిన వారికి మందులు డోర్ డెలివరీ చేయడం వైద్యరంగంలో వివిధస్థాయిల్లో పోస్టుల భర్తీకి ఆమోదించారన్నారు. జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం ద్వారా రెండవ విడత జనవరి 1నుంచి ప్రారంభించేందుకు అంగీకరించిందన్నారు. క్యాన్సర్ చికిత్సకోసం శ్రీకాకుళం, కాకినాడ, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, అనంతపురం ప్రభుత్వ వైద్యశాలల్లో కాన్సర్‌కు చికిత్స అందించేందుకు నిర్ణయించారన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు 51రోజులపాటు కొనసాగుతాయన్నారు. ఇప్పటివరకు 31లక్షల మంది రిజిస్ట్రేషన్లు చేసుకున్నారన్నారు. డిసెంబర్ 26నుంచి క్రీడా పోటీలు ప్రారంభమవుతాయన్నారు. వీటిని యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు సాంకేతిక విద్యాభ్యాసం కోసం అందజేసే టాబ్‌లను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా 8వ తరగతి విద్యార్థులకు అందజేస్తారన్నారు. అర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ టూల్ కూడా పంపిణీ చేస్తారన్నారు. జనవరి 10నుంచి23వరకు మహిళలకు ఆసరా 4విడత కార్యక్రమం, జనవరి చివరి నుంచి చేయూత కార్యక్రమం ఉంటుందన్నారు. 45నుండి 60సంవత్సరాల లోపు మహిళలకు ఆర్థికసహాయం చేసేందుకు కేబినేట్‌ఆమోదం తెలిపిందన్నారు. ఇంటింటికి కొళాయి కనెక్షన్లు ఇచ్చేందుకు ఆమోదం తెలిపిందని, షిప్పింగ్ హార్బర్ల నిర్మాణం మెరిటైం బోర్డు పరిధిలోకి తెస్తూ కేబినేట్ నిర్ణయం తీసుకున్నారన్నారు.

## ఘనంగా ప్రారంభమైన కాంచీపురం పెరుమాళ్ శిల్క్స్



**నెల్లూరు, డిసెంబరు15 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక అన్నమయ్య సర్కిల్‌లో నవ్యాంధ్రలోనే అతిపెద్ద వెడ్డింగ్ షాపింగ్ మాల్ అయిన కాంచీపురం పెరు మాళ్‌సిల్క్స్ షోరూం ను శుక్ర వారం ఘనంగా ప్రారంభిం చా రు. ఈ ప్రారంబోత్సవ కార్యక్రమం లో ముఖ్యఅతిథులుగా శ్రీశార ధాపీఠాధిపతులు జగద్గురు శంకరా చార్య సాంప్రదాయ శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి పాల్గొనగా విశిష్ట అతిథులుగా రాష్ట్ర మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్మేలు అనిల్‌కుమార్‌యాదవ్, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ, నుడా చైర్మన్ ముక్కాల ధ్వారకానాధ్, రాంరాజ్ కాటన్ ఫౌండర్ నాగరాజన్ లు పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నవ్యాంధ్రలోనే అతిపెద్ద పెళ్లి షాపింగ్ మాల్ ను నగరంలో ఏర్పాటుచేయటం సంతోషంగా ఉందన్నారు. మెట్రో నగరాలకు పరిమితైమైన నూతనమైన ఫ్యాషన్స్‌ను ఇక్కడ అందుబాటులో ఉండటం గర్వకారణమన్నారు. శుభమస్తు షాపింగ్‌మాల్‌తో రాష్ట్రంలో సుపరిచితులైన బయ్యా బ్రదర్స్ ఈ షోరూంలో కూడా మంచి లాభాలు అర్జించాలని కోరారు. నిరా ్వహకులు బయ్యా శ్రీనివాసులు మాట్లాడుతు అన్నీ వర్గాల ప్రజలకు అందుబాటు ధరల్లో అత్యాధికమైన ఫ్యాషన్స్ తమ షోరూంలో అందుబాటులో ఉంటాయన్నారు. మెట్రో నగరాలకే పరిమితమైన వెడి ్డంగ్ కలెక్షన్స్ మెత్తం ఒకే చోట దొరికేలా చేయటమే తమ అభిమతమన్నారు. ఎప్పటిలాగానే ప్రజలు తమను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రూప్‌కుమార్ యాదవ్, భయ్యా వెంకటరవికుమార్, భయ్యా రానా ప్రతాప్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవికి భారతరత్న అవార్డు ప్రకటించాలి



**కావలి, డిసెంబరు 15 ప్రభాతవార్త** అమరజీవి పొట్టి శ్రీరాములుకు భారతరత్న అవార్డు ప్రకటిం చాలని ఆర్యవైశ్య నేతలు డిమాండ్ చేశారు. అమ రజీవి 71వ వర్ధంతి వేడుకల్ని శుక్రవారం కావలి పొ ట్టి శ్రీరాములు సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగు జాతికి ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాల్ని త్యాగం చేసిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీ రాములు అని వైశ్య నేతలు కొనియాడారు. ఆయన బాటలో పయనించాలని కోరారు. వైసిపి పార్టీకి చెందిన అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, కనమర్లపూడి వెంకట నారాయణ, తిరివీధి ప్రసాద్, డాక్టర్ మనోహర్‌బాబు, నాగాచారి, గాదంశెట్టి మధుసూదన్‌రావు, ఒరుగంటి రామకృష్ణ, యం.రామకృష్ణ, బాలాజీ హైరర్స్ బొగ్గవరపు సత్యనారాయణ, తదితరులు పాల్గొని మాట్లాడారు. ఆయన సేవల్ని కొనియాడారు.

**వాసవీ క్లబ్ సెవన్ లయన్స్...** కావలి వాసవీ క్లబ్ సెవన్ లయన్స్ ఆధ్వర్యంలో అమరజీవి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ క్లబ్ గౌరవాధ్యక్షులు పాదర్తి నాగరాజు, కర్నాటి వెంకట సుబ్బారావు, అనుమాలశెట్టి శివకుమార్, తదితర వైశ్య నేతలు పాల్గొన్నారు. అమరజీవి గొప్పతనాన్ని కొనియాడారు.

**టిడిపి వైశ్య నేతలు...** అమరజీవి 71వ వర్ధంతి వేడుకల్ని పొట్టి శ్రీరాములు సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి వైశ్య నేతలు కోట రమేష్, పోతుగంటి శ్రీకాంత్, చవల రామకృష్ణ, వాయుగండ్ల వెంకటేశ్వర్లు, ఇడుముక్కల పవన్, గునుపూడి సురేష్, చవల మురళి, చవల రమేష్, రాజేంద్రప్రసాద్, గాదంశెట్టి వేణు, వేమూరు శ్రీనివాసులు, తదితరులు పాల్గొని నివాళులర్పించారు. విగ్రహానికి పూలమాలలు వేశారు. అమరజీవికి భారతరత్న అవార్డు ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## కాపుల ఆత్మీయ సమ్మేళనాన్ని జయపద్రం చేయాలి



**కావలి, డిసెంబరు 15 ప్రభాతవార్త** కావలి పట్టణం పెంకుల ప్యాక్టరీ సమీపంలోని ఏటూరి కళ్యాణ మండపంలో ఈ నెల 17వ తేది కాపుల ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందని కాపు కుటుంబ సభ్యులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కావలి మాజీ మున్సిపల్ చైర్మన్, ప్రముఖ సర్జన్ డాక్టర్ ఎన్.ప్రభా కర్‌నాయుడు పిలుపునిచ్చారు. కావలి పట్టణ కారొనేషన్ రీడింగ్ రూమ్ ఆవరణలో శుక్రవారం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడారు. రాజకీయ పార్టీలకతీతంగా జరిగే ఈ సమ్మేళనంలో కాపులందరూ పాల్గొని తమ సత్తాని చాటిచెప్పాలన్నారు. 17వ తేది ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కాపుల ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం విందు కార్యక్రమం వుంటుందన్నారు. కావలి నియోజకవర్గంలోని కాపు కుటుంబ సభ్యులందరూ విధిగా పాల్గొనాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో దేవంకొండ శ్రీనివాసులు, తోట వెంకట శేషయ్య, సమ్మన వెంకట సుబ్బయ్య, సాధు శ్రీధర్, పాలడుగు వెంకటేశ్వరరావు, తోకల వెంకటేశ్వర్లు, రామిశెట్టి కిషోర్, పసుపులేటి బాలు, బెల్లంకొండ వేణు, పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రాన్ని తనిఖీ చేసిన ఏడీఏ రాజ్‌కుమార్

**ఇందుకూరుపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త** మండలంలోని జగదేవిపేట రైతు భరోసా కేంద్రాన్ని శుక్రవారం ఏడీఏ రాజ్‌కుమార్ తనిఖీ చేశారు. అక్కడ రైతులకు 80 శాతం సబ్సిడీతో వరి విత్తనాలను నారుమళ్లు దెబ్బతిన్న రైతులకు పంపిణీ చేశారు. తరువాత వరి పొలాలను స్థానిక గ్రామ వ్యవసాయ సహాయకులు నవీ న్‌తో కలిసి ఈ క్రాపింగ్‌లో పాల్గొన్నారు. అక్క డ వరి, అరటి తోటల్లో ఈ క్రాపింగ్ పరిశీలిం చారు. రబీలో పంట సాగు చేయుచున్న ప్రతి రైతు కూడా తప్పనిసరిగా ఈ క్రాపింగ్ చేసుకోవాలని సూచించారు. అలాగే ఉద్యానవన పంటలైన అరటి, కొబ్బరి, కూరగాయాలు పంటలు మొదలైనవి ఈ క్రాపింగ్ చేసుకోవాలని సూచించారు. ఈ క్రాపింగ్ వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. రైతులకు పంట నష్టం జరిగిన, సున్నా వడ్డీ రావాలన్నా, బ్యాంకుల నుంచి రుణాలు పొందాలన్నా, పంటల భీమా పొందాలన్నా, కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్ముకోవాలన్నా, రైతు భరోసా, పీఎం కిసాన్ ప్రభుత్వ పథకాలు పొందాలన్నా ఈ క్రాపింగ్ తప్పనిసరి అని తెలియజేశారు.

## లక్ష్యసాధనకు వారధిగా విక్రమన్న తోడుగా

**ఆత్మకూరు ,డిసెంబర్15, ప్రభాతవార్త :** ప్రతి నిరుద్యోగి జీవి త లక్ష్యం ప్రభుత్వ ఉద్యోగం. ఆ లక్ష్యసాధనకు ఆత్మకూరు నియోజకవర్గ యువతకు తోడుగా నిలుస్తానని అంటున్నారు. ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇటీవల ఎపిపిఎస్సీ ద్వారా గ్రూప్-2 ఉద్యోగాలను భరుఈ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇందులో 897పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేశారు. ఇందులో ఎగ్జిక్యూటివ్ పోస్టులు 331, నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు 566ను భర్తీ చేసేలా నోటిఫికేషన్ విడుదలచేశారు. ఆత్మకూరు నియోజకవర్గంలో డిగ్రీ ఆపై చదువులు చదువుకున్న నిరుద్యోగ యువత కోసం ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి గుంటూరులోని టార్కెట్ ఐఎస్ అకాడమీవారి సహకారంతో ఆన్‌లైన్ ద్వారా ఉచిత శిక్షణ అందజేసేలా ప్రణాళిక రూపొందించారు. ఇందుకోసం తమ ఆత్మకూరు, నెల్లూరు కాంప్ కార్యాలయాల్లో ప్రత్యేకంగా ఓ విభాగాన్ని ఏర్పాటుచేసి డిసెంబర్ 27వరకు ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకునేలా విధివిధానాలను రూపొందించారు. ఆసక్తిగల యువత తమ విద్యార్హత ధృవీకరణ పత్రాల నకళ్ళతోపాటు ఫోటో, అడ్రస్ తీసుకొని సంప్రదించాలన్నారు. డిసెంబర్ 28నుంచి ఆన్‌లైన్‌ద్వారా శిక్షణా కార్యక్రమాలు గుంటూరు టార్గెట్ ఐఎస్ అకాడమీవారు ప్రారంభిస్తారని శిక్షణా సమయంలో ప్రామాణిక మెటీరియల్ అందజేస్తారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వివరాలకు 8331817569, 6281505768 నెంబర్లను సంప్రదించి పూర్తి వివరాలను పొందాలని తెలిపారు.

## భక్తి శ్రద్దలతో శ్రీ లలితా సహస్త్రనామార్చనలు



**నెల్లూరు, డిసెంబరు15 ప్రభాతవార్త** మాజీ మంత్రి పొంగూరు నారాయణ సతీమణి పొంగూరురమాదేవి వారి నివాసంలో నిర్వహించిన శ్రీ లలితా సహస్త్రనామార్చనలను శుక్రవారం మహిళలు భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గనుకుల కిషోర్ దంపతులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా గునుకుల మాట్లాడుతు తమ అధినేత పవన్‌కళ్యాణ్ నిర్ణయం మేరకు తెలుగుదేశం, జనసేన పార్టీల కలయికతో ఉమ్మడి అభ్యర్థుల గెలుపుకు శక్తి వంచన లేకుండా కృషిచేస్తామని, అలాగే నేడు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో తాము కూడా భాగస్వాములం కావటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.